తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :02, సంచిక : 330 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం మార్చి 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur




## దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్షతీర్చుకునే ప్రయత్నం
- ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,మార్చ్07(తెలుగు వెలుగు):** దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు వివరాలు 2లో

## 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు:ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,మార్చ్07(తెలుగు వెలుగు):** ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఊబకాయం సమస్యను మరొకసారి ప్రస్తావించారు. 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని నొక్కిచెప్పేందుకు ఒక నివేదికను ప్రధాని ఉటంకించారు. అది దిగ్భ్రాంతికర, ప్రమాదకర సంఖ్య అని మోడీ పేర్కొన్నారు. ఊబకాయం సమస్యను అధిగమించేందుకు వంట నూనె వాడకాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ మళ్లీ పిలుపు ఇచ్చారు. సకాలంలో చర్య తీసుకోని పక్షంలో భవిష్యత్తులో భారీ స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు. తీర ప్రాంత కేంద్రపాలిత ప్రాంతంలో పర్యటన సందర్భంగా దాద్రా, నగర్ హవేలి, దామన్, డయ్యూలో రూ. 2500 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం సిల్వాసాలో ఒక ర్యాలీలో ప్రధాని మోడీ ప్రసంగించారు. సింగపూర్ ఒకప్పుడు కొద్ది మంది మత్సకారులు నివసించిన దీవి అని, కానీ, తన పౌరుల కఠిన శ్రమ కారణంగా స్వల్ప కాలంలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారిందని మోడీ సభికులతో చెబుతూ, దాద్రానగర్ హవేలి, దామనఖ డయ్యూ కూడా అదే విధంగా మారవచ్చునని సూచించారు. కేంద్రపాలిత ప్రాంత ప్రజలు ఆ మార్పు తీసుకురాగలరు. ఆ కృషిలో వారికి దన్నుగా నిలిచేందుకు నేను సిద్ధం' వివరాలు 2లో

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

- ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం



**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. వివరాలు 2లో




## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):**తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను వివరాలు 2లో

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

- ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరు కానున్న సిఎం రేవంత్
- కిషన్ రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి



**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):** పార్లమెంట్ మలివిడత సమావేశ్వాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం వివరాలు 2లో



## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

- మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన
- వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు
- మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):** త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుం దన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ వివరాలు 2లో

## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

- 5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్
- కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం
- సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం



**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):** ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో వివరాలు 2లో



## అర్హులకు రేషన్ కార్డులు ఇస్తాం

### - మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం,మార్చ్07(తెలుగు వెలుగు):** అర్హులైన వారికి తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో మాట్లాడారు. పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని 15 నెలలు అయ్యిందని తెలిపారు. ఎన్నికల ముందు తాము ఇచ్చిన హామీలను కొన్ని పూర్తి చేశాం, మిగిలిన వాటిని కూడా త్వరలోనే వివరాలు 2లో

## మహిళల సాధికారితకు పెద్దపీట

- వారు స్వయం శక్తితో ఎదగాలన్నదే లక్ష్యం
- ఇందిరమ్మ రాజ్యంలో మహిళల ఆర్తికాభివృద్ధి
- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీతక్క



**హైదరాబాద్,07(తెలుగు వెలుగు):** మహిళలకు మంత్రి సీతక్క అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ రోజు మహిళలందరికీ శుభ దినం అని,మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది ఇందిరమ్మ రాజ్యం అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించింది ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయం అన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

## 2050 నాటికి దేశంలో 44 కోట్ల మంది ఊబకాయులు:ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అని మోడీ ప్రకటించారు. 'దాద్రా నగర్ హవేలి, దామన్ దయ్యూ మనకు కేవలం కేంద్రపాలిత ప్రాంతంకాదు, కానీ మనకు గర్వకారణం, వారసత్వ సంపద. అది విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందింది' అని ఆయన పేర్కొన్నారు. మోడీ ఒక నివేదిక గురించి ప్రస్తావిస్తూ , 2050 నాటికి 44 కోట్ల మంది భారతీయులు ఊబకాయులు అవుతారని, అది దిగ్భ్రాంతికరమని, ప్రమాదకరమని అన్నారు. ప్రతి మూడవ వ్యక్తి ఊబకాయం కారణంగా తీవ్ర రుగ్మతలతో బాధపడవచ్చునని ఆయన హెచ్చరించారు. ప్రజలకు సరసమైన ధరల్లో, నాణ్యమైన జనరిక్ మందులు సమకూర్చడానికి కేంద్రం దేశవ్యాప్తంగా 25 వేల జన్ ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయగలదని మోడీ ప్రకటించారు.

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.


## అర్హులకు రేషన్ కార్డులు ఇస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఇచ్చే కార్యక్రమం వారంలో ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం కొంత ఆలస్యమవుతుందని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని విమర్శించారు. వాటన్నింటినీ గాడిన పెడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ఏప్రిల్ లోగా బిజెపి జాతీయ అధ్యక్షుడి ఎన్నిక: లక్ష్మణ్

**న్యూఢిల్లీ,మార్చ్07(తెలుగు వెలుగు):** ఏప్రిల్ లోపు భాజపా జాతీయ అధ్యక్షుడి ఎన్నిక పూర్తవుతుందని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అనేది గత చరిత్ర అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భాజపా ఎదిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు అభ్యర్థులను పోటీలో పెట్టిన ఏకైక పార్టీ తమదని చెప్పారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న భారాసకు అభ్యర్థులను నిలబెట్టలేని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసగించిందని విమర్శించారు. ప్రజలను ఆర్థికంగా శక్తిమంతం చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు.



## దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయ పడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ది జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురళీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

(మొదటి పేజీ తరువాయి)

జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు.అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

## నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిజెఇప కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గ్గజె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళల సాధికారితకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)



ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం ఫ్రీ ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చాం అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అభిప్రాయపడ్డారు. పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారని సీతక్క చెప్పారు. ఇందిరా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించామన్నారు. మహిళా సంఘాలకు వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వము వడ్డీ లేకుండా రుణ సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. 21 వేల కోట్లకు పైగా రుణాలిచ్చాం.. వడ్డీలు, చక్ర వడ్డీలు అప్పుల బాధకు కుటుంబాలు బలి కాకుండా వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలో మహిళలందరూ సంతోషంగా ఉన్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘం అంటే ఆర్థిక భద్రత, సామాజిక రక్షణ.. మహిళా సంఘంలో చేరడం వలన ఒక సామాజిక భద్రత ఉంటుందని మంత్రి సీతక్క తెలిపారు. అందుకే 60 ఏళ్లు దాటిన మహిళలకు మహిళా సంఘంలో చేర్చుకుంటున్నామన్నారు. మహిళలు చదువు మానేసి అనేక రకాల మానసిక వేదన గురైన సందర్భాలు ఉన్నాయి.. కాబట్టి 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు కూడా మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చుకునే అవకాశం కల్పించామని చెప్పారు. మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు. మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని సీతక్క తెలిపారు. అదానీ, అంబానీలకే పరిమితం అయిన సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్లను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరి సోదరుడుగా అండగా ఉంటూ ప్రజా పాలన అందిస్తున్నారని వెల్లడించారు. మహిళలు ఏ బిజినెస్ పెట్టుకోవాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఒక సోదరుడుగా అండదండగా నిలబడి పనిచేస్తున్నారు.. మహిళలంతా ఈ ప్రభుత్వాన్ని దీవించండని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశావహుల ఆశలు

(మొదటి పేజీ తరువాయి)

ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామ రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి

● ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్



**హైదరాబాద్,మార్చ్07(తెలుగు వెలుగు):** గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.

## బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలి

● ఈటలను వేధించి ఎందుకు బటయకు పంపారు ● బీసీలపై కవిత మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది : ఎంపీ రఘునందన్‌రావు

**సిద్దిపేట,మార్చ్07(తెలుగు వెలుగు):** రాజకీయ లబ్ధికోసం బీసీలపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతున్నారు.. తప్పు బీసీలకు అన్యాయం చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. కవితకు బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్‌తో మాట్లాడి పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీకి ఇప్పించాలని కవితకు సవాల్ విసిరారు. బీసీలకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. శాసనసభలో పార్టీ ప్రతిపక్ష నాయకుడిని బీసీ నేతకు ఇవ్వండి. శాసన మండలిలో కూడా మరో బీసీ నేతకు ఇవ్వాలని ఛాలెంజ్ చేశారు. ఇచ్చిన నాలుగు మంత్రి పదవులు బీసీలకు ఎందుకు ఇవ్వరని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు బీసీల్లో పెద్ద సామాజిక వర్గానికి చెందిన ఈటెలను మధ్యలోనే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేసీఆర్ కుటుంబానికి పదవులు కావాలి.. మరి బీసీలకు పదవులు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు ఫామ్‌హౌస్ చర్చలో కేసీఆర్‌తో తాను చెప్పిన విషయంపై కవిత మాట్లాడాలని సవాల్ విసిరారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అవకాశం వస్తే బీజేపీలో ఒక మహిళకు ఇచ్చామని గుర్తుచేశారు. మొదటి ఐదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేని ఒకే ఒక కేబినెట్ ఈ దేశంలో ఏదైనా ఉంటే అది కేసీఆర్ కేబినెట్ అని విమర్శించారు. బీజేపీని విమర్శించే ముందుగా బీఆర్ఎస్ చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పారు. బీజేపీ వైపు వేలెత్తి చూపించే బదులు ముందుగా బీఆర్ఎస్ నేతలు తప్పులు సరిదిద్దుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు హితవు పలికారు.







## అంగరంగ వైభవంగా బేడం పేట జాతర మహోత్సవం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కోహీర్ మండలంలోని బడెంపేట రాచన్న స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ గారు రాచన్న స్వామికి పూజలు నిర్వహించి కల్యాణం, రథోత్సవంలో పాల్గొనారు నిర్వహించి అనంతరం ఆలయ ఈవో శివ రుద్రప్ప గారు బి బీ పాటిల్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పూజారి జగదీశ్వర్ స్వామి మరియు జిల్లా వీరశైవ లింగాత్ సమాజం గౌరవ అధ్యక్షులు సులగంటి సిద్దేశ్వర్, రాష్ట్ర నాయకులు సిహెచ్ బసవరాజు గారు ,సదాశివపేట ఎడ్ల బజార్ వీరశైవ లింగాత్ సమాజం అధ్యక్షులు గద్దిగా రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్, యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్, ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, అరుణ్ కుమార్, పోలీస్ ప్రవీణ్, సంతోష్ కుమార్, జిల్లా మహిళా గౌరవ అధ్యక్షురాలు అరుణ కవ్లాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి అన్నపూర్ణ, నర్మదా, అన్నపూర్ణ

## మదినగూడలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరీలింగంపల్లి:** మియాపూర్ మదినగూడ లోని అమ్మ భగవాన్ ఆలయంలో కల్కి భగవాన్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కొరిపల్లి రాఘవరావు, సంధ్యాదేవి దంపతులు తొలి పూజ నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. భజనలు ప్రత్యేక పూజలతో పాటు పాదుకాభిషేకం, అన్నదానం, ప్రసాదాల వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శివ కార్యక్రమాల్లో అనాథ ఆశ్రమానికి బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. అరవింద్ దాసాజీ పర్యవేక్షణలో నిర్వహించిననిర్వాహకులు అన్నపూర్ణ తులసి రాజా రవీందర్ తారక్ రఘు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్, కానిస్టేబుల్ సుధాకర్ సస్పెండ్

**మహబూబాబాద్ జిల్లా:** మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజా రామ్ మరియు కానిస్టేబుల్ సుధాకర్ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర పోలీస్ స్టేషన్ పైన విశ్రాంతి గదిలో ఇద్దరు బయట వ్యక్తులతో కలిసి మద్యం సేవించారని సిబ్బందిపై ఆరోపణతో ఫోటో సోషల్ మీడియా లో వైరల్ కాగా ఇట్టి ఘటనపై విచారణ జరిపి హెడ్ కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ పై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS రిపోర్ట్ పంపగా ఇద్దరినీ సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ ఐ.జి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.




# హైదరాబాద్ దంపతులకు గౌరవ డాక్టరేట్ పురస్కారం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: న్యూఢిల్లీ, మార్చి 5:** విశేష కృషికి గుర్తింపుగా, హైదరాబాద్‌కు చెందిన ఏవీఎస్ శ్రీధర్ మరియు ఏ లక్ష్మీ ప్రసన్నలకు విశ్వ సంస్కృతి మరియు పర్యావరణ పరిరక్షణ కమిషన్ ద్వారా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది. ఈ ప్రఖ్యాత పురస్కారాలను న్యూఢిల్లీలోని ప్రధాన్ మంత్రి సంగ్రహాలయలో జరిగిన ఘనోత్సవ కార్యక్రమంలో అందజేశారు.ఏవీఎస్ శ్రీధర్ రూపాంతరాత్మక నాయకత్వం (%Transformative Leadership%) విభాగంలో పురస్కారం పొందగా, ఏ లక్ష్మీ ప్రసన్న కళాశాఖ మరియు నిర్వహణ (%Education and Management%) విభాగంలో ఈ గౌరవాన్ని అందుకున్నారు.ఈ గౌరవ డాక్టరేట్‌లను డా. రష్మి సింగ్, కేంద్ర మంత్రి డా. పంకజ్ కుమార్ సింగ్, ప్రముఖ సినీ నటులు డా. రాకేష్ బేడి, ఎలెనా టుటెజా, నీరజ్ శేఖర్, వినయ్ ప్రభాకర్, స్వాతి మాలివాల్, కమల్ జీత్ సెహ్రావత్, అలాగే వీర్ చక్ర విజేత లెఫ్టినెంట్ తేజేంద్ర పాల్ త్యాగి మరియు మండలేశ్వర్ కౌశలేంద్ర గిరి వంటి ప్రముఖుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా సాగింది.ఈ పురస్కారం హైదరాబాద్ దంపతుల అసమానమైన కృషికి ప్రతీక. ఏవీఎస్ శ్రీధర్ వ్యాపార మరియు సమాజ రంగాల్లో అగ్రగామిగా తనదైన నాయకత్వాన్ని ప్రదర్శించగా, ఏ లక్ష్మీ ప్రసన్న విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంతో పాటు, సమర్థవంతమైన నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించారు.ఈ పురస్కారం అందుకున్నందుకు వారు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో సమాజానికి మరింత సేవ చేయడానికి తాము కట్టుబడి ఉంటామని తెలియజేశారు.

# వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయండి: వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్‌కు విన్నపం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ని మర్యాదపూర్వకంగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. కచ్చితంగా ఆస్పత్రి ఏర్పాటు గురించి తొందర్లోనే కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలకు మంచి శుభవార్త వింటారని హామీ ఇచ్చారు. కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ప్రజలను ప్రజల ఇబ్బందులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం.. అందుకే ప్రజలు తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడ గొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేశారు. ఇదే విధంగా రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కచ్చితంగా అన్ని సీట్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని గంటాపదంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, మేకల మైకెల్, కోఆర్డినేటర్ తూము సంతోష్ కుమార్, దేవ సహాయం రవి, డివిజన్ అధ్యక్షుడు సతీష్ గౌడ్ సెల్ బండిగ నరసింహ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పుట్టినరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జన్మదినం సందర్భంగా వారి నివాసంలో నాయశ్రీ ఫౌండేషన్ సంబంధించిన అనాథ పిల్లలతో మరియు స్థానిక నాయకులు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరంనాయశ్రీ ఫౌండేషన్ వారికి ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన జన్మదినము నయశ్రీ ఫౌండేషన్ కి సంబంధించిన అనాథ పిల్లలతో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఫౌండేషన్ వారు అనాథ పిల్లలను చేరదీసి దాతల సహకారంతో వాళ్ళని స్కూల్లో చేర్పించి చదివించి వాళ్ళ కుటుంబ సభ్యుల లాగా వాళ్లను చూసుకుంటున్నందుకు అభినందించారు. దానిలో భాగంగా వారికి ఫ్యాన్లు అవసరం ఉన్నాయని చెప్పినందున వారికి ఫ్యాన్లను విరాళంగా ఇవ్వడం జరిగిందని అన్నారు.



# నిజాంపూర్ (కే) పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట మండల పరిధిలోని బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్ల కార్డులు ప్రదర్శించిన విద్యార్థులు మహిళా ఉపాధ్యాయినీలకు సన్మానం పాల్గొన్న మండల విద్యాధికారి శంకర్.మార్చ్ 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని, సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కే) ప్రాథమిక పాఠశాలలో శు క్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శంకర్ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులచే మహిళల యొక్క ఔనత్యాన్ని చాటే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు అబ్బురపరచాయి.మహిళా సాధికారత ,బేటి బచావో- బేటి పడావో కు సంబంధించి ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం మండల విద్యాధికారి శంకర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణలు నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయునులైన నవనీత, సునీతలను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మీనా అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ, పాఠశాల హెల్పర్ సుగుణమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్, నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశ్రీ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూప్రపంచంలో వివిధ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని తెలియజేశారు.2015 లో భారత ప్రభుత్వం దేశంలో లింగ వివక్షత మరియు మహిళా సాధికారత గురించి ఆందోళనలు పరిష్కరించడానికి ప్రవేశపెట్టిన బేటి బచావో- బేటి పడావో( ఆడపిల్లను రక్షించండి -ఆడపిల్లను చదివించండి) పథకం యొక్క దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామని పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అవగాహన కార్యక్రమము లో అన్నారు. విద్యార్థులకు ఉమెన్స్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098,లింగ వివక్షత,లింగ సమానత్వం,గుడ్ టచ్- బ్యాడ్ టచ్,లైంగిక నేరాలు నుండి పిల్లలను రక్షించే చట్టం గురించి, వారికున్న హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు.అమ్మాయిలు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి బాగా చదువుకొని చట్టాల గురించి, వారికున్న హక్కుల గురించి తెలుసుకొని ఆత్మస్థైర్యం పెంచుకోవాలని,తద్వారా సమాజంలో జరిగే లింగ వివక్షతకు,హింసలకు గురికాకుండా తమకు తాము రక్షించుకోవాలని ఆ విధంగా సిద్ధం కావాలని కోరారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని దానికి చదువు ఒక్కటే మార్గమని అన్నారు. బేటి బచావో బేటి పడావో పథకం 22 జనవరి 2015 ప్రారంభమైందని మరియు 1)పిల్లల లింగ నిష్పత్తిని మెరుగుపరచడం.2)లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతను నిర్ధారించడం.3)ఆడపిల్లల మనుగడ మరియు రక్షణ నిర్ధారించడం. 4)లింగ పక్షపాతంతో కూడిన లింగ ఎంపిక తొలగింపును నిరోధించడం 5)ఆడపిల్ల విద్య మరియు భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ముందుకు వచ్చిందని అందుకే అందరూ తల్లిదండ్రులు లింగ వివక్షత లేకుండా తమ పిల్లల్ని బడికి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, నిజాంపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయినులు నవనీత, సునీత ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు సువర్ణ సి.ఆర్పిలు,రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో పిజేర్ నగర్ యువశక్తి మహిళా మండలి హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్స్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య పరీక్షల ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మందికి పైగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరం నిర్వహించిన మహిళా మండలి వారికి మరియు హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పాండుగౌడ్, జి.రవి, పోశెట్టిగౌడ్, మహిళా మండలి సభ్యులు %ణ%. గణిత అధ్యక్షురాలు, టీ.విజయ్ కుమార్ ఫణి కుమార్, జోహార్ సింగ్, రవి, మాధురి, సరిత, వాసంతి, ధనలక్ష్మి, షామిలి, నాగమణి, స్వప్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టీయులో పెల్వి ఈస్ ప్రొడక్ట్‌ను ప్రారంభించిన జెఎన్టీయు వీసీ కిషన్ కుమార్ రెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలు యూరిన్ సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురుకొంటున్నారని,సమస్య ను దృష్టిలో పెట్టుకొని జెఎన్టీయు విద్యార్థులు ప్రతిష్టాత్మకంగా పరిశోధన చేసి పెల్వి ఈస్ అనే ప్రోడక్ట్ ను అందుబాటులోకు తీసుకోని రావడం అభినందనీయమని జేఎన్టీయూ సి వైస్ ఛాన్సర్ కిషన్ కుమార్ రెడ్డి అన్నారు.గత 4సంవత్సరాలు కష్టపడి తమ విద్యార్థులు ఇంతమంచి ప్రోడక్ట్ ను తయారు చేసారనీ కొనియాడారు.అనంతరం టెకరో సంస్థ సీఈఓ నిశాంత్ కుమార్ మార్తా మాట్లాడుతూ మహిళలు మేనోపాజ్ సమయంలో తెలియకుండానే యూరిన్ లీక్ అయితుందని దానికి పరిష్కారం పెల్వి ఈస్ అని అన్నారు. ప్రపంచంలో ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఈ సమస్య తో బాధపడుతున్నారని అన్నారు. కష్టపడి ఈ ప్రోడక్ట్ ను తయారు చేశామని, వచ్చే నెల నుండి అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ ఫిజియో సునీత పటేల్, జెఎన్టీయు రిజిస్టార్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**కూకట్ పల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మూసాపేట వై జంక్షన్ వద్ద గల అభినందన్ గ్రాండ్ హెూటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షురాలు అరుణ ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ. ఆకాశం సగం అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మరియు ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**శంకర్‌పల్లి తెలుగు వెలుగు మార్చి 7:** శంకర్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీజ్యోతి పట్టణానికి చెందిన వివిధ రంగాలకు చెందిన మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె కేక్ కట్ చేసి మహిళలందరికీ పంచి పెట్టారు. శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు అద్దె బస్సులు, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు, 2500 స్కీం లాంటి పథకాలు ఇచ్చిన సందర్భంగా ప్రతి మహిళ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళచాలా సంతోషంగా ఉన్నారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని తెలిపారు. అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎజాస్, చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షురాలు రమ్య రెడ్డి, శంకర్‌పల్లి మండల వైస్ ప్రెసిడెంట్ సుశీల, మున్సిపల్ అధ్యక్షురాలు పుష్పమ్మ, మొయినాబాద్ పార్టీ అధ్యక్షురాలు కావ్య హరేందర్ గౌడ్, నాగమణి, నాయకులు శివ యాదవ్, నసీరుద్దీన్, ప్రశాంత్, శ్రీకాంత్, డాక్టర్లు చైతన్య రెడ్డి, హారిక, సౌజన్య, అనూష, సౌజన్య పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు 25 శాతం రిబేటును సద్వినియోగం చేసుకోండి

- జిల్లాలో 44వేల437 దరఖాస్తులకు ఫీజు నిర్ణయించబడింది
- ఈ నెల 31 వరకు మాత్రమే గడువు ఉంది
- దరఖాస్తు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- క్రమబద్ధీకరించుకోని వారికి భవిష్యత్తులో -పర్మిషన్లురావు,రిజిస్ట్రేషన్లు కూడా కావు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వెల్లడి

**కరీంనగర్,మార్చ్07(తెలుగు వెలుగు):** ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 31 లోపు ఆన్లైన్ లో ఫీజు చెల్లించినట్లయితే 25 శాతం రిబేటు లభిస్తుందని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఎల్‌ఆర్‌ఎస్ 2020 వెబ్ సైట్ లోకి వెళ్లి పరిశీలించినట్లయితే వారియొక్క దరఖాస్తు కు సంబంధించి ఫీజు వివరాలు తెలుస్తాయని జిల్లాలోని కార్పోరేషన్,సుడా మరియు మున్సిపాలిటీలు అన్నీ కలిపి 44 వేల437 దరఖాస్తులకు ఫీజు నిర్ణయించబడిందని తెలిపారు. ఫీజు నిర్ణయించబడని 1435 దరఖాస్తులు ప్రోహిబిటెడ్ లో లేనట్లయితే మళ్లీ ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే తిరిగి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.పది శాతం ప్లాట్లు అమ్మిన వెంచర్స్ కు కూడా మిగితా ప్లాట్లకు ఎల్‌ఆర్‌ఎస్ కట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు.ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎల్‌ఆర్‌ఎస్ లేని ప్లాట్లకు భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు కానీ రిజిస్ట్రేషన్ లు కానీ కావని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు ఏవైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్లు 9652404978 మరియు 7093750333 కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపివో ఆంజనేయులు,ఫీల్డ్ ఆఫీసర్లు అజయ్ రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.




# అడ్డా లేక అవస్థలు పడుతున్నా తుఫాన్ డ్రైవర్లు

- ట్రాఫిక్ రూల్స్ పేరుతో అధికారుల వేధింపులు ఆపాలి: ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్



**శేరిలింగంపల్లి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** గచ్చిబౌలి చౌరస్తా నుండి నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ జడ్చర్ల కొల్లాపూర్ ప్రాంతాలకు నిరంతరం ప్రజలను వివిధ గమ్యస్థానాలకు చేరుస్తున్న తుఫాన్ డ్రైవర్ల బ్రతుకులు అడ్డ లేక అవస్థలు పడుతున్నారని ట్రాఫిక్ రూల్స్ తో పోలీసుల వేధింపులతో తుఫాన్ డ్రైవర్ల బ్రతుకులు ఆగం అవుతున్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. అక్రమ వేధింపులను అరికట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజు గచ్చిబౌలి చౌరస్తాలో తుఫాన్ డ్రైవర్ల అడ్డా దగ్గర జరిగిన డ్రైవర్ల నిరసన కార్యక్రమానికి పర్వతాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. చందు యాదవ్ తో కలిసి ఆయన ఈ సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ డ్రైవర్లు లోన్ తీసుకొని నెలవారీగా ఈయంఐ కడుతూ బ్రతుకుతున్న వీరిని రోడ్డుమీదికి వచ్చిన వాహనాన్ని ఆపి ట్రాఫిక్ రూల్స్ పేరుతో చలానులు వేస్తూ వీరి బ్రతుకులను ఆగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తుఫాన్ డ్రైవర్ల హక్కుల కోసం అక్రమ వేధింపుల పై రాబోయే కాలంలో ఏఐటీయూసీ పోరాడుతుందని డ్రైవర్లకు అండగా ఉంటుందని ఆయన డ్రైవర్లకు భరోసానిచ్చారు. డ్రైవర్లను తన కమిటీని ఏర్పాటుచేశారు. డ్రైవర్ల కమిటీకి కృష్ణా నాయక్ ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షుడు ప్రసాద్ కోశాధికారి సాయిరాం వీరితోపాటు 17 మందితో కమిటీ ఏర్పడిందని ఈ కమిటీకి గౌరవ అధ్యక్షునిగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె చందు యాదవ్ గౌరవ సలహాదారులుగా పానుగంటి పర్వతాలు ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు తుపాకుల రాములు తుఫాన్ డ్రైవర్ల యూనియన్ నాయకులు కృష్ణ నాయక్ ప్రసాద్ సాయిరాం పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో 13న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి...

- సగర మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సాగర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రవీంద్ర భారతిలో ఈనెల 13న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో సగర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సగర మహిళ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం జగద్గిరిగుట్ట సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను సంఘం కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సగర మహిళ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న రవీంద్రభారతిలో ఉదయం 10 గంటలనుండి మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతాయని తెలియజేశారు. గ్రేటర్ పరిధిలో ఉన్న మహిళ సంఘాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గాండ్ల స్రవంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర మహిళ సంఘం ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి, కోశాధికారి సుర జయమ్మ సాగర్, జగద్గిరిగుట్ట మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమసాగర్ ప్రధాన కార్యదర్శి ఆర్ డి శాంతా సాగర్ కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క మహిళకు హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

- శ్రీరంగం ఫౌండేషన్ కో-చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** మహిళలు కృషి, పట్టుదల, ప్రతిభతో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు అని శ్రీరంగం ఫౌండేషన్ కో–చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం పేర్కొన్నారు. అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజంలో తమ ప్రతిభను నిరూపించాల నీ అన్నారు. శ్రీరంగం ఫౌండేషన్ కో–చైర్‌పర్సన్, శ్రీరంగం గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ న్యాయవాది అయిన నేను, అద్భుతమైన మహిళలకు ఒక సందేశం తెలియజేయాలనుకుంటున్నాననీ వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే ప్రతి మహిళా ముందుకు వచ్చి తన ప్రతిభను ప్రదర్శించి తన అభిరుచులు సిద్ధాంతాలు నైపుణ్యాల్లో తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి అన్నారు. ఇది మీరు అభివృద్ధి చెందాల్సిన సమయం, అంతేకాదు మహిళలు ధైర్యంగా, బలంగా ఉండి ఒకరినొకరు ప్రోత్సహిస్తూ, మద్దతుగా నిలవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాననీ మనమందరం పరస్పరం ఉత్తేజాన్ని పొందుతూ కలిసికట్టుగా ఎదగాలని మనసారా కోరుకుంటూ సమస్త మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు ఆమె చెప్పారు.

# ప్రజా భవన్‌లో రేపు అన్ని పార్టీల ఎంపీల సమావేశం

- కేంద్రంలో పెండింగ్ సమస్యల సాధన ఎజెండా



**తెలుగువెలుగు ప్రతినిధి హైదరాబాద్–(మార్చి 07):** కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భట్టి విక్రమార్క మల్లు, ఉప ముఖ్యమంత్రి (ఆర్థిక, ప్రణాళిక శాఖ) అధ్యక్షతన శనివారం ఉదయం 11 గంటలకు ప్రజాభవన్ లో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వద్ద అపరిష్కృతంగా ఉన్న రాష్ట్రానికి సంబంధించిన వివిధ సమస్యలపై చర్చించనున్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలపై ఎంపీలు రాష్ట్రం పక్షాన పార్లమెంట్ లో, కేంద్ర ప్రభుత్వం వద్ద మాట్లాడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రయత్నం చేస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ల తో పాటు రాష్ట్రానికి సంబంధించిన ఎంపీలందరిని శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఫోన్ చేసి సమావేశానికి ఆహ్వానించారు.

# రామకృష్ణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ రోజా దేవి జన్మదిన వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ రోజా దేవి రంగారావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం నాయకులు కార్పొరేటర్ రోజా దేవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్పొరేటర్ రోజా దేవికి సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామచంద్ర రావు కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు జి ప్రసాద్ సూర్యనారాయణ లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్పొరేటర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రయివేట్ ఆసుపత్రి వారు అనుమతి లేకుండా ఆసుపత్రి నడిపేస్తే చర్యలు



**శంకర్పల్లి తెలుగు వెలుగు మార్చి 7:** అనుమతి లేకుండా నడిపిస్తే తప్పవని dy dmho నాగేంద్ర బాబు అన్నారు. శుక్రవారం మండలం లోని ప్రయివేట్ ఆసుపత్రి లను తనిఖీ చేపట్టారు. రిజిస్ట్రేషన్ లు అనుమతి లేని స్కానింగ్ లు చేయకూడదని ప్రైవేటు ఆసుపత్రుల వారిని హెచ్చరించారు ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స తప్ప ఇంజక్షన్ లో ఇవ్వకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి డిప్యూటీ డిఎంహెచ్ పరిధిలోని సిబ్బంది mlhp డాక్టర్ లు వైద్య సిబ్బంది ఎండీ మన్సుర్ సుదర్శన్ రెడ్డి శోభఅనూష పాల్గొన్నారు



తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శనివారం, 08 మార్చి 2025


# మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అమ్మాయిల చదివు ఇంటికి వెలుగు.మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం చదువు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాల కల్పనకు కృషి. విద్య, ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలి. మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. **చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం:** అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా పెంచాలన్నారు బాల్యం నుంచే ఇంట్లో సమానత్వం పెంపొందించాలన్నారు. మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. **ఉద్యోగ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగాలి:** ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. పనిచేస్తున్న ప్రదేశాలలో మహిళలకు సరైన గౌరవం భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మహిళలకు పోషకాహారం అందిస్తుంది అన్నారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు బాలికలకు సరైన పోషకాహారం అందించాల్సిన అవసరం ఉందన్నారు పోషకాహార లోపం కారణంగా మహిళలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి సరైన పోషకాహారం అందించేలా అంగన్వాడి కేంద్రాల ద్వారా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అనేక రకాల ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నదని అన్నారు.మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం, ఉద్యోగ అవకాశాలు, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మహిళలకు ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ కోసం జననీ సురక్ష యోజన మహిళా సాధికారత కోసం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు .మహిళా సాధికారత కోసం సమాజం ,ప్రభుత్వం కలిసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. డిఆర్ఓ పద్మజారాణి జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధం

- **కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి**



**కడప మార్చ్07(తెలుగు వెలుగు):** దైనందిన జీవితంలో.. వాణిజ్య ప్రాంతాలు, పరిశ్రమలు, ఇంధన పైప్ లైన్, పలు రసాయనాలు, ఉత్పాదక కేంద్రాల్లో.. ఊహించని ఎలాంటి విపత్కర ప్రమాదాలనైనా తక్షణమే ఛేదించేందుకు.. జిల్లా విపత్తుల నిర్వహణ, ఫైర్ సిబ్బంది అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తూ.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉన్నామని కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు.54 జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా.. శుక్రవారం కడప నగర శివారు ప్రాంతం బలిజపల్లి పరిధిలోని హెచ్.పి.సి.ఎల్. (హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్) కు సంబంధించిన విడిపిఎల్ (విజయవాడ – ధర్మపురీ పైప్ లైన్) చైనేజ్ పైప్ లైన్ – 391 వద్ద నిర్వహించిన ఈ.ఆర్.డి.ఎం.పి. ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. డ్యామేజ్, లీకేజీ సమయంలో.. ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టాలి అన్న విషయంపై జిల్లా విపత్తుల నిర్వహణ శాఖ, ఎస్.డి.ఆర్.ఎఫ్., హెచ్.పి.సి.ఎల్. సేఫ్టీ ఆఫీసర్ అధికారుల పర్యవేక్షణలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి హాజరై.. ఫ్యూయల్ లీకేజీ అక్కడ ప్రమాద విపత్కర పరిస్థితులను.. ఎస్.డి.ఆర్.ఎఫ్., జిల్లా ఫైర్ సేఫ్టీ సిబ్బంది, రెస్క్యూ టీమ్ బలగాలు ఛేదించగలిగిన అంశాలు, సహాయక, పునరావాస చర్యల ప్రత్యక్ష ప్రయోగాల్లో పాల్గొన్నారు. అనంతరం కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను, మాక్ ఎక్స్ పర్ మెంట్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యం తోనే.. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు.. ఆఫ్ సైట్ ప్రయోగాన్ని ఒక ఎస్.ఓ.పి. ప్రకారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రయోగాలు.. భవిష్యత్తులో ఎపుడైనా అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలు జరిగితే.. ఎదుర్కొనే ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపి.. ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతను గుర్తు చేసాయన్నారు. ఇలాంటి ప్రయోగాల ద్వారా.. సమాజంలో అవగాహన పెంచడంతో పాటు.. భారీ మొత్తంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టాలను అరికట్టవచ్చన్నారు. జిల్లాలో ఇలాంటి మాక్ డ్రిల్ మొట్టమొదటగా నివహించి విజయవంతం చేయడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ప్రజా ఉపయోగ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వేదికగా మారిన హెచ్ పిసిఎల్ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు.అందులో భాగంగా.. పెట్రోలు, డీజిల్ ఉత్పాదక, సరఫరా, ఫిల్లింగ్ ప్రాంతాల్లో జరిగే ప్రాంతాల్లో.. అనుకోని పరిస్థితుల్లో ఎదురయ్యే ప్రమాదాలను జిల్లా విపత్తుల స్పందన, అగ్నిమాపక బృందాలు నియంత్రించలేని పరిస్థితుల్లో.. ఎస్.డి.ఆర్.ఎఫ్. సహకారం ఎలా తీసుకోవాలి ? అతి తక్కువ సమయంలో వారి సహాయక చర్యలు ఎలా పొందగలం అన్న విషయాలను, గత అనుభవాలను వివరిస్తూ.. ప్రతి ఒక్కరూ ప్రమాదాలు, విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో సూచించారు.ప్రమాద ఘటనలో నివారణోపాయాలకు ఉపయోగించే పరికరాల పరిశీలన, ప్రమాద కారకాలను గుర్తించే డిటెక్టర్ టీమ్ తనికీల ప్రక్రియలను ఎస్.డి.ఆర్.ఎఫ్. సేఫ్టీ అధికారులు అత్యంత ప్రావీణ్యతతో చేపట్టడం జరిగింది. అలాగే.. ఇంధనం (డీజిల్) లీకేజీలను గుర్తించే పద్ధతులను ఉపయోగించడం, లీకేజీ, ఫైర్, భయాందోళన కారణంగా అస్వస్థతకు గురైన పలువురిని.. సమీపంలోని బలిజపల్లిలో ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ మెడికల్ క్యాంపుకు, జీజీహెచ్ క్యాజువాలిటీకి అంబులెన్స్ వాహనాల ద్వారా తరలించడం, ప్రభావిత ప్రాంతాన్నంతా డీ కంటామినేట్ చేయడం, డీజిల్ పైప్ లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే ఎలా నిరోధించడం, అక్కడ జరిగిన జరిగిన సంఘటన పట్ల భయాందోళన, దుష్ప్రచారం జరగకుండా.. ఐ%డ%పీఆర్ శాఖ మీడియాను సమన్వయం చేయడం వంటి ప్రక్రియలు.. దాదాపు ఒక్క గంట 20 నిమిషాల పాటు నిర్వహించిన ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ చూపరులకు గొప్ప అనుభూతిని ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో.. హెచ్పిసీఎల్ కలకడ బూస్టర్ స్టేషన్ చీఫ్ స్టేషన్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, కడప డిప్యూటీ జెనెరల్ మేనేజర్ ఓబయ్య, మేనేజర్ పి. శ్రీకాంత్, సీనియర్ మేనేజర్లు జె. నాగార్జున రావు, గౌతమ్ కుమార్, హెచ్పిసీఎల్ అధికారులు ఎస్వీ సుబ్ర హ్మణ్యం, నవీన్, మిథిలేష్ కుమార్ తదితర అధికారులు, సిబ్బంది చక్కటి సమన్వయ సహకారాలతో ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ చక్కగా నిర్వహించడం జరిగింది.ఏపీఎస్పీడిసిఎల్ ఈఈ రమణ, హెచ్పిసిఎల్ డీజీఎం ఓబయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, సమాచార పౌర సంబంధాల శాఖ పిఆర్వో రవికుమార్, జిల్లా అసిస్టెంట్ ఫైర్ అధికారి అన్వర్ బాషా, ఆఫ్ సెట్ మాక్ డ్రిల్ పర్యవేక్షకులు, ఆక్సీలరీ, కంబాట్, రెస్క్యూ, కమ్యూనికేషన్ టీమ్స్, కామాండ్ టీమ్స్, వైద్య సిబ్బంది, హెచ్ పిసిఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళామణులకు ఎంపీపీ గంగాదేవి ఆదర్శం

- **భర్త చల్లా వెంకట నారాయణ చొరవ తో గృహిణి నుంచి ఎంపీపీ వరకు**
- **నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**
- **సొంత నిధులతో పలు సేవ కార్యక్రమాలు**

**వేముల మార్చ్07(తెలుగు వెలుగు):** నేటి మహిళా మణులకు వేముల మండలాధ్యక్షురాలు చల్లా గంగాదేవి ఆదర్శంగా నిలుస్తోంది.విద్యాగంధం లేకపోయినా స్వశక్తితో ఉన్నత స్థాయికి చేరుకున్న వారిలో చల్లా గంగాదేవి కూడా ఒకరు. చిన్ననాటి నుంచి కష్టాలను గుర్తించిన ఆమె జీవితంలో ఆదర్శంగా నిలవాలన్న ఆశయం ఆమెలో బలపడింది, భర్త చల్లా వెంకట నారాయణ ప్రజాసేవ కి తోడు కాలం కలిసి రావడం,రాజకీయాల్లో ఆమెను ప్రోస్తహించండం తో సాధారణ గృహిణి నుంచి మండల అధ్యక్షురాలు వరకు ఎదిగిన తీరు నేటి సమాజం లో ఎందరో మహిళ మనులకు చల్లా గంగాదేవి ఆదర్శం. ఈ క్రమంలో భర్త ప్రజా సేవ,సామాజిక సేవ,సొంత ఖర్చులతో అభివృద్ధి కి తోడు కాలం కలిసి రావడంతో మండల అధ్యక్ష పదవి ఆమెను వరించింది.ఈ క్రమంలో సామాజిక సేవలపై దృష్టి సారించారు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చొరవ కి తోడు ఆమె వారిని ఆదర్శంగా చేసుకొని సేవల అందించడంలోసఫలీకృతులయ్యారు.పులివెందుల పట్టణ పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కీ.శేకునపురి పాలేటమ్మ ,గంగన్న దంపతుల మూడో కుమార్తె గంగాదేవికి వేముల మండలం వేముల గ్రామ పంచాయతీ పరిధిలోని బచ్చయ్యగారిపల్లికి చెందిన చల్లా వెంకటనారాయణతో వివాహమైంది.వివాహం అనంతరం వారి ఇరువరు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాలక్రమేణా చల్లా వెంకటనారాయణ వారి తండ్రి వేముల మాజీ సర్పంచ్ కీ శే చల్లా పెద్ద వెంకటయ్య అడుగు జాడల్లో నడుస్తూ,రాజకీయాలపై దృష్టి సారించారు వైయస్ కుటుంబ సభ్యుల ఆశయాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ దశలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వేముల ఎంపీటీసీ అభ్యర్థిగా చల్లా గంగాదేవి విజయం సాధించారు. అనంతరం ఆమె ఎంపీపీ పదవి చేపట్టారు. ఆమె మాట్లాడుతూ మహిళలు కూడా అన్ని రంగాల్లో రాలించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు.యురేనియం ప్రాజెక్టు ప్రాంత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం తనవంతు చిత్తశుద్ధితో కృషి చేశానన్నారు,సొంత నిధులతో పలు సేవ కార్యక్రమాలు చేపట్టాం అని,రాబోయే కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతాం అని,వేముల మండలం ను ఎంతో అభివృద్ధి చేశాం అని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు తాను,తమ కుటుంబం రుణపడి ఉంటుంది అని అన్నారు.చదువు లేదని ఉద్యోగం లేదని నిరాశ నిస్పృహలతో బాధపడే మహిళా మణులకు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి స్ఫూర్తి.



## నిజమైన పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం: చొప్పదండి ఏఎంసీ చైర్మన్ మహేష్

**రామడుగు, మార్చ్07(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లాచొప్పదండి షాలోమ్ చర్చిలో పాస్టర్లకు సన్మానం చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్.. నిజమైన సేవ చేస్తున్న పాస్టర్లు క్రైస్తవ్యానికి వరం లాంటి వారని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు.. చొప్పదండి మండల కేంద్రంలోని హెూలీ షాలోమ్ చర్చ్ లో వాయిస్ ఆఫ్ లవ్ ఫౌండేషన్ నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 మంది ఉత్తమ పాస్టర్లకు అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎన్నో రకాల ఇబ్బందులు ఉన్నాయని వాటిని ఎదుర్కొంటూ మంచిని ప్రోత్సహిస్తున్న పాస్టర్లను సన్మానం చేయడం శుభసూచకమని అన్నారు.. ఎన్నో అష్ట కష్టాలు ఎదుర్కొని సేవలో ముందుకు సాగుతున్న సేవకులను సన్మానికి ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు.. ఏసుప్రభు ప్రేమ కృపా కనికరం మంచితనాన్ని బోధిస్తూ పాస్టర్లు ముందుకు సాగుతూ ఉంటారని వారిపై కొన్ని సందర్భాల్లో మతోన్మాదులు దాడి చేయడం దురదృష్టకరమని అన్నారు.. పాస్టర్లు ప్రపంచ శాంతి కోసం ప్రజల శాంతి సౌభాగ్యం కోసం విరివిగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు.. అంతర్జాతీయ ప్రసంగీకులు డాక్టర్ ప్రవీణ్ పగడాల మాట్లాడుతూ క్రైస్తవ్యం పై చాలా మంది చిన్నచూపు చూస్తున్నారని.. దేవుని ప్రేమ తెలుసుకొని అన్ని రకాల ఇబ్బందులు పడుతున్న వారు సహజంగా క్రైస్తవులుగా మారుతారని అన్నారు.. ప్రపంచ క్రైస్తవులంతా శాంతి సమాధాన కోసం సమాజ సేవ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సందర్భంగా 25 మందికి పాస్టర్ పాస్టర్లు పాస్టరోల్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేసి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ ఎబ్రామల్లేశం, బిషప్పు శాంతి కుమార్, అమోస్ , యాది ప్రకాష్, అబ్రహం, వినయ్ సాగర్, శ్యామ్సన్ , ప్రకాష్, కొంతమంది పాస్టర్లు పాల్గొన్నారు.

## సైనికుడికి గన్ విద్యార్థికి పెన్



**రామడుగు,మార్చ్07(తెలుగు వెలుగు):** చిలుకూరి బాలాజీ శివాలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మారాం సంకల్పం తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్ష రాస్తున్న సుమారు రెండు లక్షల 50 వేల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు" సరస్వతీ కటాక్షం " పేరుతో పెన్నులు అందించాలని లక్ష్యంతో నేడు జెడ్పిహెచ్ఎస్ తెలంగాణ మోడల్ స్కూల్ రామడుగు జడ్పిహెచ్ఎస్ రామడుగు పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు ప్రధానం చేయడం జరిగింది. శ్రీనివాసులు సేవా సంస్థ ప్రతినిధి అవధూత శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీటి పద్మజ, ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు శైలజ మరియు ఉపాధ్యాయులు శ్రీనివాస్ (గణితం )శ్రీనివాస్( ఇంగ్లీష్) శ్రీనివాస్( హిందీ) శ్రీనివాస్ (జూనియర్ అసిస్టెంట్) శ్రీకాంత్ కిషన్ ఎండి సర్వర్ లు పాల్గొన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నూతన కమీషనర్‌గా గౌస్ ఆలం...



**కరీంనగర్ టౌన్, మార్చ్07(తెలుగు వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ ఉన్నాతాధికారులను బదిలీ చేసింది. కరీంనగర్ కొత్త పోలీస్ కమిషనర్ గా గౌస్ ఆలం బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఈయన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుత కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి స్థానంలో ఈయన విధులు నిర్వహించనున్నారు.

## అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ అధ్యక్షుడిగా డాక్టర్ వాసుదేవ శ్రీనివాస్

**కరీంనగర్ టౌన్, మార్చ్07(తెలుగు వెలుగు):** కరీంనగర్ జిల్లా సర్జన్స్(KASS) కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవా హన సర్జన్స్ నూతన అధ్యక్షుడిగా వాసుదేవ శ్రీనివాస్ను ఎన్నుకు న్నట్లు అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. పలువురు డాక్టర్లు మాట్లాడుతూ.. అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ ద్వారా పలు ఉచిత క్యాంపులు, ఆధునిక సర్జరీ మార్పులను విధివిధానాలు, కార్య చరణ రూపొందించుకొని ముందుకెళ్తామని చెప్పారు.



# స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం: ఎంపీడీవో రామాంజనేయులు రెడ్డి



**పులివెందుల అర్బన్ మార్చ్07(తెలుగు వెలుగు):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా ఏడవ రోజు ఐసీడీస్ ఆధ్వర్యంలో స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో మెదానంలో ఐసీడీస్ సిబ్బంది మరియు విద్యార్థిని ల చే నిర్వహించిన 2కె రన్ ను పులివెందుల ఎంపీడీఓ రామాంజనేయులు రెడ్డి, ఐసీడీస్ సీడీపీఓ శ్రీలత, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ఇంట, బయట ఎందు లోనూ తీసిపోకుండా అన్నింటిలోనూ ముందంజ లో ఉండాలని,ఆర్థికంగాను, మానసికంగాను, శారీరకంగాను దృడం గా ఉంటూ దేశ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం అనే నినాదంతో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్న మని తెలియజేశారు. విద్య, వైద్యం, వ్యాపారాలు,రాజకీయాలు, క్రీడలు, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాలలో మహిళలు ఎన్నో విజయాలు సాధిస్తున్నరని రంగం ఏదైనా పురుషలతో సమానంగా ఉన్నత శిఖరాలను అందుకుంటు తాము ఇంటికి పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారని ప్రస్తుత సమాజంలో ఎన్నో అవరోధాలు వస్తున్నాయి అయినా వాటిని అప్రమత్తంగా ఎదుర్కొని సమాజంలో ధైర్యంగా నిలబడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సూపర్ వైజర్ లు మాబున్ని, సరితా దేవి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పీవీ ఇన్స్టాల్లర్ ( సూర్య మిత్ర) శిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తులకు ఆహ్వానం



**పులివెందుల రూరల్ మార్చ్07(తెలుగు వెలుగు):** నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ పులివెందుల, కడప జిల్లా వారు రాష్ట్రం లోని నిరుద్యోగ యువతకు సోలార్ ఎనర్జీ నందు "సోలార్ పీవీ ఇంస్టాలర్- సూర్యమిత్ర" వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందిస్తున్నామని అసిస్టెంట్ డైరెక్టర్ నేషనల్ అకాడమీ ఆఫ్ కంట్రక్షన్స్ కడప జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రాకేష్ తెలిపారు . ఐటీఐ /డిప్లొమా/ బీటెక్ పాస్ అయిన అభ్యర్థులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ నందు ఎంపిక ప్రక్రియ రుగుతుంది కావున ఆసక్తి కల అభ్యర్థులు మార్చ్ 10 వ తేదీ లోపు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ పులివెందుల సంస్థ నందు హాజరు కావాలని ఎంపికైన విద్యార్థులకు సుమారు 90 రోజులపాటు శిక్షణ తో పాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పించబడుతుంది అని తెలియజేశారు . శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వడంతోపాటు అర్హతలను బట్టి సోలార్ విద్యుత్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 99851 42155 , 9032382762 నంబర్ల పై సంప్రదించలని తెలియజేశారు.

# సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి: మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి



**పులివెందుల మార్చ్07(తెలుగు వెలుగు):** పులివెందుల తెలుపుదేశం కార్యాలయంలో ఈరోజు పులివెందుల నియోజకవర్గం పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిది పేదలకు పెన్నిధి అని, గతంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ విషయంలో చాలా ఆలస్వతం ఉండేదని కష్టకాలంలో కూడా ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు సీఎం రిలీఫ్ ఫండ్ చెప్పుల విషయంలో ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నారని, ఎవరైనా బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయి చేసుకోవచ్చని ఈ సందర్భంగా సూచించారు. మొత్తం 14 మంది లబ్ధిదారులకు గాను 18,34,554/- రూపాయలకు సంబంధించిన చెక్కులను మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.

# ఎస్సారైటీలో ముందస్తు మహిళా దినోత్సవం




**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యములో అహిలియా భాయ్ జన్మదినోత్సవం మరియు మార్చ్ 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కళాశాలలో నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం కో ఆర్డినేటర్ చిన్న సురేష్ బాబు (సివిల్ హెచ్.ఓ.డి) మాట్లాడుతూ అహిలియ భాయ్ జీవిత విశేశాలను క్లుప్తంగా తెలియజేసారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అహిలియా భాయ్ 19 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సైన్యమును ఎదిరించి మహిళలకు సమాజములో గౌరవమును సంపాదించిపెట్టింది అన్నారు. విద్యార్థినులు మాట్లాడుతూ అహిలియా భాయ్ దాతృత్వము, బహుళ దేవాలయాల నిర్మాణము, బావులు, శిల్పకళను ప్రోత్సహించి మహిళా లోకానికి మార్గదర్శకురాలు అయ్యారన్నారు. అనంతరము ముందస్తు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అధ్యాపకురాల్లకు కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి లు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంధత్వనివారణ మనందరి బాధ్యత

- లింగాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ సుభాషిణి



**లింగాల మార్చ్07(తెలుగు వెలుగు):** సర్వేంద్రియానా %శీ% నయనం ప్రధానం అంటారు, అటువంటి ప్రాముఖ్యంగల కళ్ళను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలను నిత్యంచూస్తూ, కంటిపై ఒత్తిడి పెరిగి, అంధత్వ%శీ%, దృష్టిలోపాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, కనుక కంటిని ఎక్కువ శ్రమపెట్టకుండా, సరైన పౌష్టికాహారమైన కోడిగుడ్లు, మాంసం, చేపలు,ఆకుకూరలు, క్యారెట్ వంటి కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని, తద్వారా దృష్టిలోపాలను నివారించేందుకు అవకాశం ఉందని లింగాల ప్రాథమికఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుభాషిణి పేర్కొన్నారు.జిల్లాఅంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో ఎగువలింగాల జిల్లాపరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కడపఅంధత్వ నివారణ సంస్థ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, గతంలో స్క్రీనింగ్ శిబిరంలోగుర్తించిన దృష్టిదోషాలు గల విద్యార్థులకు కంటిఅద్దాలను ఉచితంగా పంపిణీచేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా బ్లైండ్ కంట్రోల్ సొసైటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు నాలుగుకోట్లమంది అంధులలో కోటి మందికి పైగా భారతదేశంలోనే ఉన్నారని, అందులో 26 శాతం 15 ఏళ్ల లోపు చిన్నారులేనని, ప్రపంచఆరోగ్యసంస్థ, ఆంధ్రప్రదేశ్ అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛందసంస్థల నిర్విరామ కృషితో కొంతవరకు అందత్వాన్ని తగ్గించి, వారిసమస్యలను నివారిస్తున్నారని, తగిన ముందుజాగ్రత్తలు తీసుకుంటే దృష్టిలోపాలను 80 శాతంవరకు ముందే అరికట్టవచ్చునని, తమ జిల్లాఅంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వపాఠశాలలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహించి, దృష్టిదోషం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సలు, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు కంటిఅద్దాలను వైద్యాధికారులు, ఇన్చార్జి హెడ్మాస్టర్ సురేష్ రెడ్డి తదితరుల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లింగాల ప్రభుత్వఆసుపత్రి వైద్యాధి కారి డాక్టర్ సుభాషిణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాం,బాధ్య ప్రధానోపాధ్యాయులు గజ్జల సురేష్ రెడ్డి, దివ్యాంగుల ప్రత్యేకవిద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైద్యఆరోగ్య సిబ్బంది కుసుమకుమారి, ఆసియాబేగం తదితరులు పాల్గొన్నారు

# వాగ్దేవిలో ఘనంగా మహిళా దినోత్సవం




**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు శుక్రవారం జ్యోతిప్రజ్వళనతో ప్రారంభిచారు. ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు డివిస్పీ పి.భావన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. పురుషులకంటే మహిళలు క్రొత్త ఆలోచనలతో అనేక ఆవిస్కరణలను చేయగలరని ఇటీవలి కాలంలో నిరూపించారని తెలిపారు. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోగలిగే నిరంతర జీవనాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోగలిగే ఉన్నత స్థితికి చేరుకుని స్త్రీ శక్తి ఏంటో ప్రపంచానికి తెలియజేయా లన్నారు. ఇందుకు ఉదాహరణ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారని, అంతేకాకుండా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మహిళామణులు మదర్ తెరీసా, కల్పనా చావ్లాలను ఆదర్శంగా తీసుకొని జీవితంలో పరులకు,దేశానికి సేవచేయాలని వివరించారు. మరియు మహిళలు సాంకేతికతను ఉపయోగించి సంఘంలో జరుగుతున్న వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించాలని తెలిపారు. లింగ సమానత్వం ద్వారా స్థిరమైన సమాజ రూప కల్పన చేయగలమని, మహిళలు అనుకున్న లక్ష్యంగా ముందుకు సాగాలంటే అది చదువుతోనే సాధ్యమని, ప్రతి ఒక్క విద్యార్థిని విలువలతో కూడిన విద్యను అభ్యసించి చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సిద్దేశ్వర రావు ఆకాంక్షించారు. గత వారం రోజులుగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కె. లావణ్య కుమారి, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.వి.వి.ప్రసాద్, అడ్మినిస్ట్రేటర్ రజనీకాంత్ రెడ్డి, హెచ్.ఓ.డి లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవు

- కలెక్టరేట్ లో షి బాక్స్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు మార్చ్07(తెలుగు వెలుగు):** పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులను లైంగిక వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవని, అలాంటి వేధింపులకు గురవుతున్న వారు "షీ బాక్స్" లో ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి. రంజిత్ బాషా అన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఏపీజేఏసీ అమరావతి, కర్నూలు జిల్లా మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల సందర్భంగా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన షి బాక్స్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న మహిళా ఉద్యోగులు బహిరంగంగా చెప్పలేని సమక్షంలో షీ బాక్స్ లో ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ సూచించారు. వేధింపులకు గురిచేసే వారిపై చర్యలు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఏవో సింధు సుబ్రహ్మణ్యం, ఏపీ జేఏసీ అమరావతి జిల్లా అధ్యక్షులు .కె.వై.కృష్ణ మరియు మహిళా విభాగం ఛైర్పర్సన్ సహెరా బాను, శివ పార్వతి, ఏపీఆర్ఎస్ఏ ఉపాధ్యక్షులు %ం% ఏపీ జేఏసీ అమరావతి సహఅధ్యక్షులు, పద్మావతి, జిఎస్ ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం, మహిళలు ప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో వైద్యంతో ప్రజలకు మంచి సేవ అందించారు.

- ఉన్నత విద్యకు వెళుతున్న డాక్టర్ల దంపతులకు ఘనంగా సన్మానం

**పత్తికొండ,తుగ్గలి మార్చ్07(తెలుగు వెలుగు):** గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందించిన నవీన్ ప్రతిమలు, ఉన్నత విద్యకు వెళ్తున్న వైద్యుల సేవలు మరువలేనివని అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్వో రఘురాం రెడ్డి అన్నారు. తుగ్గలి లోనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య అధికారులు, డాక్టర్ దంపతులు, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ,డాక్టర్ ప్రతిమ లు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళుతుండడంతో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు, ప్రజలు, మిత్రులు, వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భాస్కర్, డిప్యూటీ డిఎంహెచ్వో రఘురాం రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ 6 సంవత్సరాలు, డాక్టర్ ప్రతిమ లు 2 సంవత్సరాలు పాటు చక్కగా విధులు నిర్వహించి, వైద్య ఆరోగ్య శాఖకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్నులను పొందారని వారు అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళుతున్న డాక్టర్ దంపతులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రతిమ లు మాట్లాడుతూ తుగ్గలి మండలం తమకు సొంత మండలం లాగా ఉన్నదని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సొంత ఇల్లు లాగా ఉన్నదని, ఈ ప్రాంత ప్రజలు, సిబ్బంది తమకు అందించిన సహకారం ఎప్పటికీ మరవలేమని వారు అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఉద్యోగులు, వారికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, క్షయ వ్యాధి సూపర్వైజర్ ఈరన్న, పి హెచ్ ఎన్ సరస్వతి, సూపర్వైజర్లు వెంకటరామయ్య, నాగమ్మ, స్టాఫ్ నర్స్ లు మహేశ్వరి, రామ్ లక్ష్మి ,రాజేశ్వరి, యుడిసిలు శ్రీనివాసులు, పరమేశు ,ఫార్మాసిస్టు రమేష్, ల్యాబ్ టెక్నీషియం మౌలాలి, సి హెచ్ ఓ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం,
08 మార్చి 2025



## వేసవిలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య లేకుండా చూసుకోండి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు మార్చ్07(తెలుగు వెలుగు):** వేసవి కాలంలో జిల్లాలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆదేశించారు.శుక్రవారం కర్నూలు నగర శివార్ల లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఉంది, సుంకేసుల నుండి నీటిని డ్రా చేసుకుంటున్నారా,సుంకేసులలో ఎన్ని టీఎంసీల నీటి లభ్యత ఉంది, నీటి ఎద్దడి లేకుండా తగినంత నీరు ఉందా, అని కలెక్టర్ కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ ని ఆరా తీశారు.జిల్లాలో నీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 200 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ప్రస్తుతానికి సుంకేసులలో 0.8 టిఎంసి ల నీటి లభ్యత ఉందని, సుంకేసుల నుండి నీటిని కూడా డ్రా చేసుకుంటున్నామని కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.నీటి సమస్య ఏర్పడకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఈఈ శేషసాయి, డిఈ నరేష్, డిఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు లోబడి వ్యాపారం చేస్తున్న నాపై ఆరోపనలు తగవు సూరిశెట్టి ప్రసాద్ గుప్త



**మైదుకూరు మార్చ్07(తెలుగు వెలుగు):** మైదుకూరుకు చెందిన వ్యాపారవేత్త మిల్లర్ సూరిశెట్టి ప్రసాద్ గుప్తా మీడియా సమావేశం నిర్వహించారు, శుక్రవారం మైదుకూరు లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తమ కుటుంబం ధాన్యం కొనుగోలు చేసి తద్వారా బియ్యం వ్యాపారం చేస్తున్నామని, ప్రభుత్వం బియ్యం టెండర్ విధానం తీసుకుని వచ్చిన తరువాత గత సంవత్సరం అనంతపురం జిల్లాలో ప్రభుత్వం టెండర్ ద్వారా విక్రయించిన 25,000 క్వింటాల్ లు బియ్యాన్ని కొని వాటిని పాలిష్ చేసుకుని వ్యాపారం చేశాను, ఎక్కడ మార్కెట్ ఉంటే అక్కడ అమ్ముకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది, ఒకప్పుడు ఫుడ్ గ్రీన్ లైసెన్సు కంట్రోలింగ్ సిస్టం ఉండేది దానిని ప్రభుత్వం తొలగించింది ప్రస్తుతం బియ్యం దేశంలో ఎక్కడైనా కొనుగోలు చేసి అమ్ముకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది, గతంలో ప్రభుత్వం నుండి బియ్యాన్ని కొనుగోలు చేసి మార్కెట్ చేసే క్రమంలో కొందరు వ్యక్తులు నామీద ఫిర్యాదు చేశారు, ఫిర్యాదు మేరకు అధికారులు నామీద విచారణ చేసి ఎటువంటి తప్పిదాలు లేవని తేల్చారు,(ఎఫ్ సీ ఐ)ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వం బహిరంగ వేలంలో అనేక బియ్యం రకాలను టెండర్ల ద్వారా విక్రయిస్తుంది ఎఫ్ సీ ఐ టెండర్ విధానంలో కర్ణాటక రాష్ట్రంలో 7600 క్వింటాళ్లు కొనుగోలు చేసి పాలిష్ చేసి విక్రయిస్తున్నామని, ఈ విధానంలో అమ్ముకునేందుకు ప్రభుత్వము అన్ని అనుమతులు ఇచ్చింది, ఈ విధానం తెలియక కొంతమంది వ్యక్తులు నాపై అపోహలు పడుతున్నారు, కొందరు అధికారులకు కూడా ఈ విధానం పై అవగాహన లేదని ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకే వ్యాపారం చేస్తున్నాను అక్రమ వ్యాపారం చేయడం లేదని అయన తెలిపారు, మీడియా ద్వారా అనుమతి పత్రాలను కొనుగోలు పత్రాలను ఇచ్చి అపోహ లేకుండా చేయాలన్న ఉద్దేశ్యం తో తెలియజేస్తున్నట్లు సూరిశెట్టి ప్రసాద్ గుప్త వివరించారు.

## ప్రతి మహిళా లక్ష్యాన్ని అధిగమించాలి

**● మహిళా దినోత్సవ వేడుకలో సీడీపీఓ సుగుణ**



**రాయచోటి బ్యూరో మార్చ్07(తెలుగు వెలుగు):** ప్రతి మహిళ నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకుని, నిర్ణీత సమయం లో నిర్దిష్ట ప్రణాళిక తో కష్టపడితే పురుషులతో పాటు అన్ని రంగాల్లో రానించగలరని సీడీపీఓ సుగుణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శ్రామిక మహిళా సంఘం, సీఐటీయూ, ఐద్వా రంగాల ఉమ్మడి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరయిన సుగుణ గారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చదువుఒక్కటే మహిళలు ఎదగడానికి ప్రధాన ఆయుధం అని బాగా చదివి ఆర్థిక సామాజిక రాజకీయా రంగాల్లో రానించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ హైదర్ అలీ మాట్లాడుతూ మూఢనమ్మకాలు, అసమానతలు, నిర్లక్ష్యం, స్వీయ మానసిక ధోరణి వీడినప్పుడే మహిళలు రానించగలరని తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కష్టపడితే ఎవరితో నైనా పోటీలో నెగ్గాగలమని నేడు క్రీడల్లో పథకాలు సాధిస్తూ దేశ ప్రతిష్ట ను పెంచడం లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అధ్యాపకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు పని గంటలు పెంచుతున్నారని సమానపనికి సమానవేతనం ఇచ్చినప్పుడే ఆర్థికఅభివృద్ధిసాధ్యం అన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ సమాజాభివృద్ధి లో నాటి నుండి నేటి వరకుమహిళ ల ది ప్రత్యేక స్థానం అని ఇంటిపని లో పారిశ్రామిక వాడ లో సాంకేతిక రంగాల్లో రాజకీయాల లో మహిళలు రానించాలంటే ప్రభుత్వాలు మహిళా చట్టాలను హక్కులని కఠినంగా అమలు చేయాలన్నారు పని చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులు తీవ్రత తగ్గించాలని కోరారు. మహిళాభివృద్ధికి వారి రిజర్వేషన్ లు సక్రమంగా అమలు చేసినప్పుడే మహిళా సాధికారత పరిపూర్ణత వస్తుందని తెలిపారు. అనంతరం శ్రామిక మహిళా నేత స్వప్న స్త్రీ వివక్ష రూపాలను కష్టాలను పాట రూపంలోవినిపించారు. చివరగా మహిళా సంక్షేమం కోసం ఉమ్మడిగ ప్రతిజ్ఞ చేశారు. అందరికి బాగా చదివి పైకి ఎదగాలని పెన్నులు బహూకరించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకురాళ్లు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు

## క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రతాప్ రాజు ప్రమాణ స్వీకారం



**రాజంపేట మార్చ్07(తెలుగు వెలుగు):** రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఈరోజు విజయవాడ ఎస్ఎల్వి గ్రాండ్ లో అద్దేపల్లి ప్రతాప్ రాజు ప్రమాణస్వీకారం చేశారు ఎండి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సూర్యనారాయణ రాజు, డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు తదితరులు ప్రమాణ స్వీకారం చేసినట్లు వారు విజయవాడ నుంచి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడి మడకల కుమార్, రాజంపేట తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, నందలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంటా గోపి, సుందర్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు స్టేషనరీ వితరణ




**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** వాసవి క్లబ్ సిరిపురం ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గుండా పద్మనాభయ్య ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ మలిపెద్ది రాజేశ్వరరావుఆర్థిక సహకారంతో శుక్రవారం స్థానిక డిబిసిఎస్ హైస్కూల్ లో (దుగ్గి బాలయ్య చిన్న సంజీవమ్మ మునిసిపల్ హైస్కూల్లో) 10వ తరగతి చదువుతున్న 31మంది విద్యార్థులకు టెన్త్ పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వారి ఉపయోగార్థము 10,000 రూపాయల విలువైన స్టూడెంట్స్ కిట్ (ప్యాడ్, జామెట్రీ బాక్స్, స్కేల్, పౌచ్, పెన్సిల్, పెన్స్) మొదలైన వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మలిపెద్ది రాజేశ్వర రావు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులు అందరూ పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రెసిడెంట్ గుండా పద్మనాభయ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ తరఫున తాము ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిడ్స్ అందచేసినందుకు వాసవి క్లబ్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్టిక్ క్యాబినెట్ సెక్రెటరీ అనుమల. వేణుగోపాల్, వాసవీ క్లబ్ సెక్రటరీ బచ్చు అశోక్ కుమార్, ట్రెజరర్ జయం సురేష్ బాబు, మాజీ సెక్రటరీ పచ్చి పులుసు నరసింహారావు, బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, సుబ్బారావు, జయం వేణుగోపాల్ మరియు వాసవి క్లబ్ వనిత న్యూ మెంబర్స్ రాజా, వెంకట వరలక్ష్మి, పద్మావతి, నళిని పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల ఐక్యత చాటేందుకే ర్యాలి: డిఎస్పీ పృతి భావన




**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** అంతర్జాతీ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహిళల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా పట్టణంలో ర్యాలీ నిర్వహించినట్లు ప్రొద్దుటూరు డీఎస్పీ పుతి భావన అన్నారు. శుక్రవారం స్థానిక గీతాశ్రమంలోని వేంకటేశ్వర డిగ్రీ కాలేజి నుంచి శివాలం సెంటర్ వరకు కాలేజీ విద్యార్థులు, మహిళా అధికారులు, మహిళలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పోలీసు శాఖ, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ, వికసిత ఫౌండేషన్‌లు సంయుక్తంగా మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వెంకటేశ్వర డిగ్రీకాలేజీ, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ ఎస్ విద్యార్థినులు పాల్గొన్నారు. ర్యాలీని జయప్రదం చేసిన విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, వికసిత పౌండేషన్ వ్యవస్థాపకురాలు శూలం లక్ష్మిదేవి, మహిళా కానిస్టేబుల్స్, వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి గౌరీ శంకర్, మునయ్య , ఎన్సిసి ఇన్ స్పెక్టర్ దావీదు, విమల హేమలత, తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం



**తొండూరు మార్చ్07(తెలుగు వెలుగు):** మండలంలోని మల్లేల గ్రామము అంగన్వాడీ కేంద్రంలో జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జరుపుచున్న వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యం లో " భేటీ బచావో – భేటీ పడావో ". కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య హాజరయ్యారు వారు మాట్లాడుతూ ఆడ పిల్లల శాతం గణనీయంగా తగ్గుతుందని అక్రమ గర్భస్రావాలు చేయించడం చట్ట రీత్యా నేరమని , అబ్బాయి కావాలని ఆడ శిశువులను స్కానింగ్ ద్వారా తెలుసుకొని భ్రూణ హత్యలు చేయించడం అమానుషమని, ఈ చర్య ల వలన సమాజం లో ఆడ, మగ ల మధ్య అసమానతలు ఏర్పడి అసాంఘిక కార్యక్రమాలు, స్త్రీల పై అఘాయిత్యాలు అధికమవుతాయని , అబ్బాయిలకు వివాహాలు ఆలస్యం కావడం, బహు భర్తుత్వం లాంటి పరిస్థితులు ఏర్పడతాయని,కావున అక్రమ గర్భ స్రావాలను నిరోధించాలని ,అక్రమ గర్భస్రావాలు చేసే వైద్యులకు, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి " గర్భ స్థ పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం 1994 ప్రకారం 3 నుండి 5 సంవత్సరాల జైలు శిక్ష, 10. వేల నుండి 50 వేల రూపాయల జరిమానా విడించబడునని వైద్యుల యొక్కడాక్టర్ పట్టా రద్దు చేయబడునని,మరియు సంబంధిత ఆసుపత్రిని సీజ్ చేయ బడునని తెలిపారు.కావున అక్రమ గర్భస్రావాల కు సంబందించి సమాచారం సంబంధిత అధికారులకి తెలియచేయాలని లేదా 104 కాల్ సెంటర్ కి తెలియ చేయాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారనీ తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల సాధికారత వారి హక్కుల కోసం ఏర్పడిందే మహిళా దినోత్సవం




**కర్నూలు మార్చ్07(తెలుగు వెలుగు):** మహిళల సాధికారత వారి హక్కుల కోసం ఏర్పడిందే మహిళా దినోత్సవం జరుపుకోవడం గర్వకారణం అని జిల్లా న్యాయశాఖ అధికార సంస్థ కార్యదర్శి లీల వెంకట శేషాద్రి అన్నారు. గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం స్థానిక కట్టమంచి రామలింగారెడ్డి మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల , ఎస్. ఏ.బి.క్యాంపు,కర్నూలు లో మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు . జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతు మహిళల హక్కులు, సాధికారత, సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటానికి సాంకేతంగా మార్చి 8 న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు . సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాల్లో స్త్రీ, పురుషులు సమానమని చెప్పడమే ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అక్కడి పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమములో అసిస్టెంట్ కమండెంట్ మహబూబ్ బాషా, డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకట రెడ్డి, ఎం. సుగుణమ్మ, ఏ. మేరీ సరోజ, బి.లక్ష్మి దేవి, ఆర్. ఎస్. చంద్రకళ దేవి, మంజుల రాణి, నాగలక్ష్మి, కుమార్, అమీన విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు: టూ టౌన్ సిఐ యుగంధర్

**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టూ టౌన్ సిఐ యుగంధర్ తెలిపారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్‌లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్ల ను గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచిం చారు.తనిఖీల్లో డి.ఎన్.సి.సి, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## నీటి పన్ను వసూలు వేగవంతంగా చేయాలి



**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** నీటి పన్ను వసూలు వేగవంతంగా చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు ఇంజనీరింగ్ విభాగం మస్టర్ ను పరిశీలించి అలాగే ఇంటి పన్ను నీటి పన్ను వసూళ్ల చేయుటకు ఫిటర్స్ లకు సూచనలు ఇచ్చారు. నీటి పన్ను వసూలుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ కొళాయి కనెక్షన్లు గమనించి వాటిని క్రమబద్ధించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే పాత బకాయిలను వసూలు చేయవలసిందిగా ఆదేశించారు. పన్నులు కట్టని యెడల కుళాయి కనెక్షన్ తొలగించవలసిందిగా ఆదేశించారు.

## వడ్డీ కట్టి రుణాలు రెన్యువల్ చేసుకోవాలి



**దేవనకొండ మార్చ్07(తెలుగు వెలుగు):**సహకార సంఘం ద్వారా రుణాలు తీసుకున్నా రైతులు వడ్డీలు కట్టి తమ రుణాలు రెన్యువల్ చేసుకోవాలని కేడీసీసీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. దేవనకొండ మండలంలో పలు గ్రామాల రైతులు వ్యవసాయ రుణాలు తీసుకొని చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటివారు కనీసం వడ్డీ కట్టి రుణాలు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అలాగే పండ్ల తోటలు వేసుకునే రైతులకు ఎకరాకు 3 లక్షల రూపాయలు చొప్పున రుణం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా బ్యాంకులో అప్పుల రికార్డులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున, సీఈవో రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు అల్పాహారం అందజేత

**ఆదోని మార్చ్07(తెలుగు వెలుగు):** ఆస్పత్రిలో వివిధ రకాల వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు వారి బంధువులకు ప్రతి శుక్రవారం అల్పాహారం అందిస్తున్నట్లు ఏఐఎంఐఎం ఆదోని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జునైద్ తెలిపారు. శుక్రవారం ఆదోని ఏరియా ఆసుపత్రిలో ఏఐఎంఐఎం నాయకులు రోగులకు వారి బంధువులకు అల్పాహారం పొట్లాలను అందజేశారు. వారు చేస్తున్న సేవలను రూములు వారి బంధువులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం నాయకులు నాసిర్ హుస్సేన్, అహ్మద్ హుస్సేన్, ఖాసీం, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి ప్రజా దర్బార్

**పులివెందుల మార్చ్07(తెలుగు వెలుగు):** పులివెందుల పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఆయా గ్రామాల వారీగా వారి వారి సమస్యలను బీటెక్ రవి కి తెలియజేయగా ఆయన అప్పటికప్పుడు అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి ఆ సమస్యలను పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు నాయకులతో ఆయన చర్చించారు. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగిరెడ్డి, వేంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి అజ్జు గుట్టు రఘునాథరెడ్డి, కె వేలం వారి పల్లి కౌన్సిలర్ రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరెడ్డిని పరామర్శించిన తులసిరెడ్డి



**పులివెందుల మార్చ్07(తెలుగు వెలుగు):** కడప జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దేవిరెడ్డి జ్యోతి రెడ్డి ఇటీవలే బెంగుళూరులో రెండు మోకాళ్ళ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకొని పులివెందుల స్వగృహానికి వచ్చారు. జ్యోతిమ్మ భర్త డా. సదాశివా రెడ్డి కూడా ఇటీవలనే చేతికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ విషయం తెలిసి రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డా. నర్రెడ్డి తులసి రెడ్డి పులివెందులలో జ్యోతి రెడ్డిని సదాశివారెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తులసి రెడ్డి వెంట పి. భాస్కర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి, నాగరాజు, తమ్మిశెట్టి వెంకటేష్, అమర్, ఉత్తన్న, రాజు, ఐచర్ రమణ వున్నారు.

# లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం

**ప్రొద్దుటూరు మార్చ్07(తెలుగు వెలుగు):** పట్టణంలోని డీఎస్పీ ఆఫీస్ నందు లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు ముందస్తు మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు డిఎస్పి భావన పుతి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవప్రదంగా సన్మానించడం చాలా సంతోషకర విషయం అని, వివిధ రంగాలలో మహిళల విజయాలను గుర్తించడం, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలందరూ మహిళా సాధికారత దిశగా పయనిస్తూ,ధైర్య సాహసాలతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు. లోకా సమస్త హ్యూమన్ రైట్స్ రాయలసీమ జిల్లాల విభాగ జనరల్ సెక్రెటరీ జె.శ్రీనివాసులు, మహిళా విభాగ జనరల్ సెక్రటరీ ఆర్.రెడ్డి ప్రసన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి.చౌడేశ్వర రావు, వై.మధుసూదన్ రెడ్డి, పి.రామచంద్ర, కడప జిల్లా చైర్మన్ పి.వెంకట్ యాదవ్, డైరెక్టర్ ఎన్.సి.ఓబులయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా మహిళలు పురుషులతో సమానంగా హక్కులు కలిగి ఉన్నారని, మహిళలు వారి పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించి ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని వివరించారు. లోకా సమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులందరూ కలిసి శాలువాతో డీఎస్పీ భావన పుతి, ఏఎస్ఐ ఎ.వి.రాజామణి ని గౌరవప్రదంగా సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొద్దుటూరు పట్టణ చైర్మన్ ఎన్.సుధీర్ కుమార్, నియోజకవర్గ చైర్మన్ జె.చంటి, సభ్యులు సి. కళ్యాణ్, పి.నరసింహ, ఇ.వెంకటసుబ్బయ్య, ఆర్.గురు నందన్, ఎ. వి.సుబ్బయ్య, ఎమ్.సుచరిత, ఎస్.సుదర్శన్, ఎస్.కేశమ్మ, పి. సుమలత, పి.సుజాత, వర్ధిని పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు మార్చ్07(తెలుగు వెలుగు):** ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యార్థులను ప్రోత్సహించారు.శుక్రవారం స్థానిక ఎస్ఎపి క్యాంప్ లోని నగర పాలక ఉన్నత పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం తో పాటు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడి గా మారి విద్యార్థులకు గణితం సులభంగా అర్థమయ్యే విధంగా టిప్స్ నేర్పించారు.తొలుత కలెక్టర్ పదవ తరగతి గదిలో గణితం బోధిస్తున్న సబ్జెక్ట్ టీచర్ తో మాట్లాడారు.పదవ తరగతి విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎంతమంది హాజరయ్యారు, ఎంతమంది ఆ అయ్యారు అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని అడిగి తెలుసుకున్నారు.పబ్లిక్ పరీక్షల్లో మ్యాథ్స్ సబ్జెక్టు లో ఏ విధంగా గుర్తు పెట్టుకోవాలి? మ్యాథ్స్ లో సమస్యలను ఏ విధంగా సులభంగా పరిష్కరించాలో చిట్కాలు నేర్పిస్తున్నారా అని కలెక్టర్ గణిత సబ్జెక్ట్ టీచర్ ని ఆరా తీశారు.విద్యార్థుల్లో కొంతమంది స్లో లెర్నర్స్ ఉంటారని, అలాంటి విద్యార్థులకు మ్యాథ్స్ సులువుగా అర్థం అయ్యేలా బోధించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.గణితంలో ఒక సమస్యను తీసుకొని, ఏ విధంగా పరిష్కరించాలని కలెక్టర్ ఒక విద్యార్థితో పానెల్ బోర్డ్ మీద చేయించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా పదవ తరగతి విద్యార్థులకు ఏ విధంగా గుర్తుపెట్టుకోవాలో స్వయంగా విద్యార్థులకు బోధించారు.గణిత సమస్యలను పార్ట్ లుగా విభజించుకుని, పరిష్కరించినట్లయితే సమాధానం చాలా బాగా గుర్తుంటుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని, అందరూ బాగా చదువుకుని 10వ తరగతిలో మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.అదే విధంగా ఇంటర్, బి.టెక్ లేదా డిగ్రీ లను కష్టపడి బాగా చదివి, మంచి ఉద్యోగం సాధించాలని కలెక్టర్ సూచించారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని, సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడారు.ఎంతమంది టీచర్లు ఉన్నారు, ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎంతమంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా, అని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు. వర్చువల్ విధానం ద్వారా పాఠాల బోధనను బాగా వినియోగించుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ కి సూచించారు. పాఠశాల ఆవరణంలో శుభ్రత మెయింటెయిన్ చేయాలని, ప్రతి మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛతా దివస్ కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల ఆవరణం మరింత పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ను కూడా త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అనంతరం మధ్యాహ్న భోజనంను కలెక్టర్ తనిఖీ చేశారు.అన్నం వండడానికి ఫిల్టర్ వాటర్ ను వినియోగించాలని, అందువల్ల అన్నం నాణ్యతగా ఉంటుందని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ఆదేశించారు.గుడ్లను పరిశీలించి, గుడ్ల సైజు చిన్నగా ఉండడ్తి గుడ్లను సప్లై చేస్తున్న సంబంధిత ఏజెన్సీ కి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఫోన్ చేసి డీఈఓ ను ఆదేశించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వెంకటరెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి,కీర్తి,హనుమేష్,ఎంపిక

- అభినందించిన,హెచ్ఎం,గ్రామ పెద్దలు



**బొమ్మనహాల్ మార్చ్07(తెలుగు వెలుగు):** మండల పరిధిలోని,గోవిందవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8 తరగతి చదువుతున్న,కీర్తి, హనుమేష్,కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో (ఎన్ఎంఎంఎస్) ఉత్తీర్ణత సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యారని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజసూరుడు తెలిపారు, శుక్రవారం ఆయన స్థానిక విలేకరులకు వివరాలు వెల్లడించారు,కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహించి, అత్యంత ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేస్తోందని,ఇందులో భాగంగా మన గోవిందవాడ గ్రామ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు కీర్తి,హనుమేష్,ఈ పరీక్ష రాయగా అర్హత సాధించారని వారికి,ఒక్కొక్క విద్యార్థికి ఒక్క సంవత్సరానికి 12 వేలు చొప్పున, మొత్తం 60 వేల రూపాయలు, చొప్పున ఉపకార వేతనం అందనుందన్నారు,గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకుగాను వీరిద్దరిని పాఠశాల కమిటీ చైర్మన్, మరియు గ్రామ పెద్దలు,పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించిన, సుధీర్,సుధాకర్,ఉపాధ్యాయులకు మరియు ఇతర ఉపాధ్యాయ బృందానికి,ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,

# శ్రీ శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల పనులను పర్యవేక్షించిన జె.సి.ప్రభాకర్ రెడ్డి

**యాడికి మార్చ్07(తెలుగు వెలుగు):** యాడికి మండల కేంద్రమైన యాడికి లో శుక్రవారం నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి కుంటలో అంగళ్లు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా కుంటలో పలు వురు వ్యాపారులదారులతో మాట్లాడి అనంతరం ఆలయ కమిటీ సభ్యులను కలిసి బ్రహ్మోత్సవ వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,టి.డి.పి. మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎం.పీ.పీ.వేలూరి రంగయ్య, టి.డి.పి. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు జె.సి.అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలి

- డీ.పీ.ఎం ఎస్.వి ప్రవీణ్ కుమార్
- మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలన్న రైతన్నలు



**వేముల మార్చ్07(తెలుగు వెలుగు):** ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి రైతు మొగ్గు చూపాలని,తద్వారా ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం చేకూరడంతో పాటు పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని,ముఖ్యంగా రైతులకు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వరిస్తాయని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.వి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక దుగ్గన్నగారిపల్లె గ్రామంలోనీ ప్రకృతి మోడల్స్ ను ఆయన సందర్శించి వారి యొక్క అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేముల మండల కేంద్రంలోని రైతులు సోమేస్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి లు వేసిన పీ.ఎం.డి.ఎస్ పొలాలు మరియు అందులో వేసిన అంతర్ పంటలును విజిట్ చేశారు.అందులో భాగంగా ఆ రైతులు యొక్క ప్రకృతి వ్యవసాయంలో పండిస్తున్న పంటలను,వారు పాటిస్తున్న పద్ధతులను మరియు అనుభవాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని,మరింత దిగుబడికి సంబంధించిన సూశనలు,సలహాలను ఆయన ఇవ్వడం జరిగింది.అయితే ఈ ప్రకృతి వ్యవసాయం మరింతగా ముందుకు పోవడానికి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి అని రైతులు డీ.పీ.ఎం ను కోరగా..ఆయన ఏర్పాటుకు తప్పకుండా తాము సహరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ ఎం.టీ భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ రవీంద్ర గౌడ్,యూనిట్ ఇంచార్జిలు రామ్మోహన్ నాయుడు,వెంకటేష్,అంజన్ రెడ్డి, ఐ.సీ.ఆర్.పి శివమనోహర్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

# మార్చి పద్నాలుగున జనసేన ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయండి: పందిటి మల్హోత్రా



**మైదుకూరు మార్చ్07(తెలుగు వెలుగు):** మైదుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు జనసేన పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు జనసేన పార్టీ ఇన్చార్జ్ పంధిటి మల్హోత్రా ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి, కడప పార్లమెంట్ సమన్వయ కర్త తాతంశెట్టి నాగేంద్ర మరియు జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా టీడీపీ-జనసేన సమన్వయ కర్త సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 14న కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మైదుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. జనసేన పార్టీ 100% స్ట్రైక్ రేటుతో జరుగుతున్న ఈ ఉత్సవంలో అందరూ పాల్గొనాలని, దానికి కావాల్సిన ఏర్పాట్లను నియోజకవర్గ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో చిలుంగారి కృష్ణమూర్తి, శ్రీరాం వంశీ, గోగు భరత్, భూమిరెడ్డి సిద్ధాంత్, ఐటీ కోఆర్డినేటర్ వెంకటేష్, కరిముల్లా, పంధిటి అజేష్, వీర మహిళలు సుజాత, సుహాసిని తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభకు వేలాదిగా తరలిరండి ..

- జన సైనికుల ఐకమత్యం చాటి చెప్పాలి: తాతంశెట్టి నాగేంద్ర



**జమ్మలమడుగు మార్చ్07(తెలుగు వెలుగు):** ఈనెల 14వ తేదీపిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు వేలాది సంఖ్యలో జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు తరలి రావాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పలగాడి మోటు వద్ద గల గౌసియా షాదీ ఖానా ఫంక్షన్ హాల్ నందు జమ్మలమడుగు జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున అధ్యక్షతన జనసేన పార్టీ ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి అశేష సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పిఠాపురం వైపు అడుగులు వేయాలని తెలిపారు. 2014 మార్చి, 14వ తేదీన ఏర్పడిన జనసేన పార్టీ నాటి నుంచి 2024 వరకు ఎన్నో అవమానాలతో, అవహేళన లతో సాగడం జరిగిందన్నారు. 2024 ఎన్నికలలో ఒక చేత్తో టిడిపిని మరో చేత్తో జనసేన కార్యకర్తలను పట్టుకొని ఎన్.డి.ఏ కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరంకుశ ప్రభుత్వానికి స్వస్తి పలికిన గొప్ప నాయకులు మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి సమస్యపరిష్కరించే దిశగా జనసేన పార్టీ ఉంటుందన్నారు. మార్చి 14, 2025 తేదీ వైఎస్ఆర్సిపి అధినేత, వైసిపి కార్యకర్తలు జనసేన ఆవిర్భావ సభను చూసినా చూడకపోయినా ప్రపంచం మొత్తం పవన్ కళ్యాణ్ ఏమి మాట్లాడ బోతున్నారోనని వేచి చూస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఒక పార్టీ అధినేతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిని అవహేళనగా మాట్లాడడం జగన్ కు సిగ్గుచేటు అనిపించ లేదా అన్నారు. పవన్ కళ్యాణ్ సినిమా తీస్తే ఆయన రెమ్యూనికేషన్ కు మీ స్థాయి ఉంటుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి స్వూన్ కు ఎక్కువ గ్లాస్ కు తక్కువ అని అన్నారు. జనసేన పార్టీ ప్రతి, నాయకుడికి, కార్యకర్తకు భరోసా ఇచ్చేలా ఆవిర్భావ సభ ఉంటుందన్నారు. అనంతరం జమ్మలమడుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర మరియు దేశ రాజకీయ నాయకులలో మచ్చలేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని శాఖలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అమలు అవుతున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తారన్నారు.ప్రజలకుఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకుని వెళ్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. అనంతరం తుంగ రమణయ్య , రంజిత్ కుమార్, జివి రమణ, గురు కుమార్, పవన్ కుమార్ లు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో జనసేన నాయకులు కాటమ, వినయ్, కిరణ్ , సుబ్బు ,శేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నరసింహ, శివకృష్ణ, జగదీష్ మైలవరం, పెద్దమోడియం మండల జనసేన అధ్యక్షులు, వీర మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాశి నాయన జ్యోతి క్షేత్రంపై అటవీ- పోలీసుల దాడులు

**● నిర్మాణాలు కూల్చివేత**

**● సమయం ఇవ్వాలని కోరిన అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి**



**బద్వేలు మార్చ్07(తెలుగు వెలుగు):** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతి చెందిన కడప జిల్లాలోని బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలంలోని అడవులలో నెలకొన్న కాశినాయన మహాసమాధి ఉన్న జ్యోతి క్షేత్రంపై అటవీ పోలీసు అధికారులు పెద్ద ఎత్తున తమ బలగాలతో వచ్చి దాడులు చేశారు. ఈ సందర్భంగా వారు జ్యోతి క్షేత్రంలో ఉన్న నిర్మాణాలను బుల్డోజర్ల సాయంతో కూల్చివేశారు. విషయం తెలుసుకున్న శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి ఆధ్వర్యంలో పలువురు భక్తులు పలువురు స్వామీజీలు తరలివెళ్లి అధికారులను కాలవేళ్లా పడ్డారు. అయినా కూడా వాళ్ళు కనికరించలేదు. అక్రమ నిర్మాణాలను తాము కూల్చి వేస్తున్నట్లు అధికారులు చెప్పుకొచ్చారు. కూల్చివేతలను కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీ ఆచలానంద స్వామి మాట్లాడుతూ ఈ కాశీనాయన క్షేత్రం భక్తులకు ఎంతో పరమ పవిత్రమైనదని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాలలో కూడా కాసినాయన స్వామి భక్తులు ఉన్నారని ఇక్కడ ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగలేదని ఆయన అధికారులకు వివరించారు. అంతేకాక ఎంపీ ,ఎమ్మెల్యే నిధులతో ఇక్కడ రోడ్లు విద్యుత్ సౌకర్యాలు కల్పించారని , ఇక్కడ ఎలాంటి ఆక్రమణలు జరగలేదని ఆయన అధికారులకు తెలిపారు. అయినప్పటికీ అధికారులు వారి మాటలు లెక్కచేయకుండా భక్తులు స్వామీజీలతో వాగ్వాదానికి దిగారు. దురుసుగా ప్రవర్తించారు. ఇక్కడ అక్రమ నిర్మాణాలు ఉన్నాయంటూ వారు కూల్చివేతలను పోలీసుల సహాయంతో కూల్చివేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ హిందువులపై ముఖ్యంగా కాశినాయన క్షేత్రంపై దాడులు చేయడం పలువురు విమర్శిస్తున్నారు. ఎంతో మహిమాన్వితమైన కాశీనాయన క్షేత్రంపై బుల్డోజర్ల సహాయంతో నిర్మాణాలను కూల్చివేయడం పట్ల హిందూ సంఘాలు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇవేవీ పట్టించుకోకుండా అధికారులు మాత్రం నిర్మాణాలను కూల్చివేశారు .ఇకపోతే కాశీనాయన క్షేత్రంపై గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న దాడులు వివాదాలను ఏ నాయకుడు కూడా పట్టించుకోవడం లేదు. జిల్లాకు చెందిన వైకాపా నేతలు కానీ టిడిపి నేతలు కానీ జనసేన నేతలు కానీ కాంగ్రెస్ నేతలు గాని ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ముఖ్యంగా శ్రీ చాలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో కాశినాయన భక్తులే పోరాటం సాగిస్తున్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా కాసినాయన క్షేత్రంపై దాడులు చేయడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న బిజెపి నాయకులు కూడా చూసి చూడనట్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే కాలంలో ఈ పార్టీలన్నిటికీ బుద్ధి చెప్తామని వారు పేర్కొంటున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా ఈ దాడుల పట్ల ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. వారు కూడా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని తద్వారా లాభపడ్డాలన్న ఉద్దేశంతో వీరు అడ్డుకోవడం మానేశారు. మొత్తానికి ఎంతోమందికి రాష్ట్రవ్యాప్తంగా అన్న కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన సదుపాయం కల్పిస్తున్న కాశీనాయన క్షేత్రాన్ని అక్కడ ఉన్నటువంటి నిర్మాణాలను కూల్చివేసేందుకు ఇప్పటికే పలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అటవీ, పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో వచ్చి నిర్మాణాలను కూల్చివేశారు..**కాశినాయన క్షేత్రంలోని నిర్మాణాలను కూల్చివేయడం. అన్యాయం: శ్రీ విరజానంద స్వామీజీ.**కాశినాయన క్షేత్రంలో ఉన్న నిర్మాణాలు అక్రమంగా నిర్మించారని కూల్చివేయడం తగదని శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విరజానంద స్వామి వారు పేర్కొన్నారు. ఇక్కడ ఉన్నటువంటి నిర్మాణాలకు ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో నిర్మించారని అలాగే ప్రభుత్వమే స్వయంగా బస్సులు నడిపిందని పేర్కొన్నారు. అంతేకాక ప్రభుత్వ ఆధ్వర్యంలోనే విద్యుత్ సదుపాయాలు ఇతర సౌకర్యాలు కల్పించారని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం హిందూ వ్యతిరేక ధోరణలను చేపడుతోందని, భక్తుల మనోభావాలను పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాశినాయన క్షేత్రం పై దాడి చేయడం పట్ల కాశీనాయన భక్తులు పెద్ద సంఖ్యలో ఆవేదన చెందుతున్నారని ఆయన బాధపడ్డారు. కానీ సనాతన ధర్మాన్ని రక్షిస్తాం అంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాశినాయన క్షేత్రంపై ఇంత పెద్ద ఎత్తున రాద్ధాంతం దాడులు చేస్తున్న నోరు మూసుకొని ఉండటం ఏమిటని కాశినాయన భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఎన్డీఏ ప్రభుత్వం కూడా హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని వారు ధ్వజమెత్తారు .పరిస్థితులు ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో ప్రభుత్వం గద్దె దిగక తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. త్వరలో కాశి నాయన క్షేత్రాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వార్తలు పెద్ద ఎత్తున వ్యాపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యను కాశినాయన భక్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోరా డేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైనా బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్ల సమీపంలో గల కాశినాయన క్షేత్రంలోని పూర్తి నిర్మాణాలను తొలగించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్లు తెలుస్తోందని కాశి నాయన భక్తులు ఆగ్రహిస్తున్నారు. కానీ ప్రజల పక్షాన పోరాడవలసిన వైకాపా నాయకులు కానీ బీజేపీ నాయకులు కానీ జనసేన నాయకులు కానీ కనిపించకపోవడం విడ్డూరంగ ఉందని పలువురు ధ్వజమెత్తుతున్నారు. ఏది ఏమైనా కాసినాయన క్షేత్రాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వార్తలు ధావాలనం లా రాష్ట్రవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు వ్యాపిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు గమనించి హిందూ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు పేర్కొంటున్నారు.

# విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళలు

**● సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలి ● వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ**





**హనుమకొండ, మార్చ్07(తెలుగు వెలుగు):** ముందు తరాలతో పోల్చుకుంటే ప్రస్తుత తరంలో మహిళలు విభిన్న రంగాల్లో ముందు వరుసలో నిలుస్తున్నారని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మల గీతాంబ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మల గీతాంబ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని, అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని అన్నారు. ముందు తరాలతో పోల్చుకుంటే విభిన్న రంగాల్లో ముందున్నామన్నారు. కలెక్టర్లు, పోలీస్, తదితర ఎన్నో ఉద్యోగాలు మొదలుకొని ఆకాశం వరకు మహిళలు ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందు నిలుస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఎందులోనూ తీసుపోలేరని, ఉద్యోగాలు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, అందుకు కలెక్టర్లు, తదితర ఎంతోమంది ఉద్యోగులే నిదర్శనం అని అన్నారు. ఒకరికొకరు గౌరవించుకున్నప్పుడే సమాజం ఎంతో ముందుకు వెళ్తుందన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలన్నారు. మహిళలు జీవిత మార్గంలో లక్ష్యాన్ని కష్టపడి సాధించాలన్నారు. మనం కష్టపడి సాధించిన ప్రగతి ప్రస్థానాన్ని నెమరు వేసుకున్నప్పుడు ఎంతో సంతోషంవేస్తుందన్నారు. విభిన్న రంగాలలో రాణిస్తున్న మహిళలు మరెంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్నో అవరోధాలను దాటి ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా అధికారులు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యమాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళా ఒక రోల్ మోడల్ అని పేర్కొన్నారు. సమాజంలో పురుషులే మహిళా దినోత్సవం నిర్వహించినప్పుడే అసలైన మహిళా దినోత్సవం అని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులను ప్రోత్సహించి నప్పుడు మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తారని అన్నారు. భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పోర్ట్స్, కల్చరల్ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా మహిళా అధికారులు, ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో, కుటుంబ వ్యవస్థలో మహిళలే కీలకమని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో స్త్రీల పట్ల వివక్షను రూపుమాపే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అన్ని రంగాలలో మహిళలను ప్రోత్సహించాలన్నారు. టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ వరంగల్ జిల్లాల మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. వివిధ పోటీలలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని పేర్కొన్నారు. వివిధ బాధ్యతలలో ఎంతో ఒత్తిడి ఉండే మహిళా ఉద్యోగులు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మరింత ఉత్సాహన్ని కలగజేస్తాయన్నారు . తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ లో కీలక బాధ్యతల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, మహిళా అధికారులు నీరజ, అనురాధ, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జన ఔషధ మందులను సద్వినియోగం చేసుకోండి

**● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల,మార్చ్07(తెలుగు వెలుగు):**ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివస్ సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లోని జనరిక్ మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బ్రాండెడ్ కంపెనీల మందులను అందుబాటులో ఉంచుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మంచి బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ మందుల దుకాణాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా బిపి, షుగర్ ఉన్నవాళ్లకి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో అతి తక్కువ ధరకే మందులు లభ్యమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ కలెక్టర్ వెంట ఉన్నారు ఉన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా సన్ ప్రీత్ సింగ్



**హనుమకొండ, మార్చ్07(తెలుగు వెలుగు):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసింది. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సన్ ప్రీత్ సింగ్ 2011ఐపిఎస్ బ్యాచ్ కు చెందినవారు. 2012 సంవత్సరంలో ములుగు ఏ. ఎస్పీ, వరంగల్ రూరల్ ఓ ఎస్ డి గా పని చేశారు. అనంతరం ఎల్.బి నగర్ డిసిపీ గాను, ఎస్పీగా జగిత్యాల్ లో పనిచేశారు. ప్రస్తుతం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనర్ గా బదిలీ అయినారు.

## సంగారెడ్డి జిల్లాకి నూతన పోలీస్ బాస్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్07(తెలుగు వెలుగు):** సంగారెడ్డి జిల్లా ఎస్పీ గా విధులు నిర్వర్తిస్తున్న చెన్నూరి రూపేష్ నీ నార్కోటిక్స్ ఎస్పీ గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి ఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే కొత్త గూడెం జిల్లా ఓ ఎస్డి గ విధులు నిర్వహిస్తున్న పారితోష్ పంకజ్ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ గ నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని సూచించారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



**ఖానాపూరం మార్చ్07(తెలుగు వెలుగు):** ఖానాపూరం మండలలో గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాల గురించి వినతి పత్రం ఎంపిడిఓ కార్యాలయంలో యంపిడిఓ అందుబాటులో లేకపోతె సూపర్డెంట్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు ఎస్కే ఉస్మాన్ భాష ఉపాధ్యక్షుడు వెంగళ శీను కార్యదర్శి బిక్షపతి వెంకటమ్మ ప్రసన్న పార్వతి సోమక్క నరసయ్య కవిత రమేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు

## మాకు జీతాలు రాలే.. సమస్యలు తీరలే..

**- మండల స్పెషల్ ఆఫీసర్‌కు జి.పి కార్మికుల విన్నపం**



**బయ్యారం,మార్చ్07(తెలుగు వెలుగు):** గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీ కార్మికులు వివిధ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి కార్మికులకు జీతాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కార్మికులు అన్నారు. జనవరి1 నుండి కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని 2 నెలలు గడిచిన జీతాలు చెల్లించక పోవడంతో పాటు,మరికొన్ని సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు మారం.శ్రీనివాస్ రెడ్డి, ఏకాంబరం, లతీఫ్, అశోక్, ఆదిశేషులు,రాము,వర్ష, అశోక్,ఏకాంతం,విజయ్, హమీద్,వెంకన్న పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆటో డ్రైవర్ మృతి

**బయ్యారం క్రైమ్, మార్చ్07(తెలుగు వెలుగు):**మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిధిలో ఆటో డ్రైవర్ జలగం అన్వేష్( 33) సంవత్సరాలు ,గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రవికుమార్ శుక్రవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలంగా మృతుడు మద్యానికి బానిసై,తరచూ భార్యా,భర్తల మధ్య కలహాలతో మనస్థాపానికి గురిచెంది మృతి చెందినట్లు తెలిపారు. గురువారం మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు ముఖ్యం

భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్‌తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్‌లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్‌నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది.భారత్‌కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్‌లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్‌లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

# మహిళలకు అగ్రస్థానంతోనే అభివృద్ధి!



ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా.. భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీలిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ది పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి. భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్య,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు

- భారత కీర్తిపతాకను ఎగరేసతున్నవారు ఎందరో
- త్రిష లాంటి వారికి మరింత ప్రోత్సాహం దక్కాలి

**న్యూఢిల్లీ,మార్చి7:** క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మిర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.



# ఉదారవాదమే కాంగ్రెస్‌కు బలం



కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ విషయమై ఇటీవల తలెత్తిన వివాదాన్ని గమనించినపుడు, ఆ పార్టీకి మొదటినుంచి గల ఉదారవాద సంప్రదాయాలు అనివార్యంగా గుర్తుకు వస్తాయి. ఆ పార్టీ 1885 లో ఆరంభమైనప్పటి నుంచి 1947లో దేశ స్వాతంత్ర్యం వరకు, ఆ తర్వాత కూడా కొన్ని దశాబ్దాల పాటు కొనసాగిన ఈ సంప్రదాయాలు పార్టీ బలాలలో ఒకటిగా ఉండేవి. అందువల్లనే రాజకీయంగా అపుడపుడు ఒడిదుడుకులు ఎదురైనా, తీవ్రమైన సమస్యలంటూ సంస్థాపరంగా ఏర్పడలేదు. పాలనా పరమైన వైఫల్యాల వల్ల సమస్యలు వచ్చినా, సంస్థ మాత్రం పటిష్టంగానే కొనసాగింది. ఆ పరిస్థితుల కొంతకాలంగా మారుతున్నాయి. అందుకు ఒక ముఖ్యకారణం తన ఉదారవాదాన్ని వదలివేస్తుండటం.థరూర్‌కు సంబంధించి జరిగిందేమిటో ముందుగా చూసి, తక్కిన చర్చలోకి తర్వాత వెళదాము. ఆయన కొచ్చిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభలో జనవరి 12న ప్రసంగిస్తూ, ఆ రాష్ట్రం సాధించిన ఆర్థిక ప్రగతి గురించి కొన్ని వివరాలు ప్రస్తావించారు. అవన్నీ '2024 గ్లోబల్ స్టార్టప్ ఎకో సిస్టమ్ రిపోర్టు' నుంచి తీసుకున్నవి. ఆ నివేదిక మొత్తం ప్రపంచంలోని 45 లక్షల స్టార్టప్ కంపెనీల పనితీరును మదింపు చేసి రూపొందించినది. దాని ప్రకారం, కేరళ కంపెనీలు సాధించిన విలువ 1.7 బిలియన్ల అమెరికన్ డాలర్లు. 2021 జులై నుంచి 2023 డిసెంబర్ వరకు వాటి వృద్ధిరేటు మొత్తం ప్రపంచంలో సగటున 46 శాతం కాగా, కేరళ రేటు 254 శాతం. ఇది 5 రెట్ల కన్న ఎక్కువ. అదే నివేదికను ఆధారం చేసుకుంటూ కేరళ ఆర్థికాభివృద్ధి గురించి థరూర్ మరి కొన్ని వివరాలు కూడా పేర్కొన్నారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కేరళ ర్యాంకులు పెరగటాన్ని ఉదహరించారు. అదే విధంగా ద న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లోనూ ఒక వ్యాసం రాసారు. దానితో కాంగ్రెస్ పార్టీ కేరళ శాఖ ఒక్కసారిగా థరూర్‌పై విరుచుకుపడింది. విమర్శలు చేయటమే గాక, ఆయన తన లెక్కలు సరిచూసుకుని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. లెక్కలు సరిగానే ఉన్నాయని, క్షమాపణ చెప్పవలసిందేమీ లేదన్నిది ఆయన సమాధానం. అగ్నికి ఆజ్యం తోడైనట్లు తర్వాత రోజున మరొకటి జరిగింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక మలయాళం పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో తను మాట్లాడుతూ, రాజకీయాలు కాకుండా తనకు రచనలు, ప్రసంగాలు, ప్రపంచ వ్యాప్తంగా ఆహ్వానాలు, సమావేశాల వంటి ఇతర అవకాశాలు కూడా ఉన్నాయని, రాజకీయాలూ పార్లమెంట్ సమావేశాల వల్ల అన్నిటికీ వెళ్లలేకపోతున్నానని చెప్పారు.ఆ పాడ్‌కాస్ట్ వారు ఆ పాఠాన్ని ఇంగ్లీషులోకి అనువాదం చేస్తూ, తనకు వేరే రాజకీయ అవకాశాలు కూడా ఉన్నాయన్నట్లు రాసారు. అందుకు తర్వాత క్షమాపణలు చెప్పారు గాని ఆలోగా భూకంపం రానే వచ్చింది. థరూర్‌పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు మలయాళీలే. మలయాళ పాడ్ కాస్ట్‌లో ఏమున్నదో వారు చూడగలరు. చూసే ఉంటారు కూడా. అయినా అంతా రాజకీయమయం గనుక తమ విమర్శలు ఆపలేదు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ ది కేరళ అయినందున విషయాన్ని ఆయన ద్వారా రాహుల్ గాంధీకి చేరవేసారు. థరూర్‌కు కష్టాలు కట్టగట్టుకుని రావటంతో సమస్య అంతటితో ఆగలేదు. అదే రోజులలో, ప్రధాని మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం కావటం మంచి పని అని ఆయన ఒక మాట అన్నారు. దానితో మీడియా సంస్థలు, "ఇతర అవకాశాలు" అనే మాటను దీనికి ముడిపెట్టి తను బిజెపిలో చేరనున్నారా అనే కథనాలు రాయటం మొదలుపెట్టాయి.కేరళ అభివృద్ధి గురించి థరూర్ ప్రసంగాన్ని వేణుగోపాల్ సైతం అప్పటికే విమర్శించారు. కాని ప్రసంగం పూర్తి పాఠాన్నీ వీరెవరూ చదివినట్లు లేరు. అందులో మోడీపై చాలా విమర్శలున్నాయి. ఆర్థిక రంగం, పారిశ్రామికరంగం, మేకిన్ ఇండియా, ఉద్యోగ కల్పన, మహిళలకు అవకాశాలు మొదలైన పలు అంశాలు పరిస్థితిని థరూర్ స్పష్టంగా విమర్శించారు. అయినా ఆగని కేరళ కాంగ్రెస్ నాయకులు తనను పార్టీనుంచి వెళ్ళిపోవాలనటం మొదలుపెట్టారు. ఈ పరిస్థితులలో థరూర్ వాస్తవాలను వివరించేందుకు రాహుల్ గాంధీని అపాయింట్‌మెంట్ కోరారు. విశేషం ఏమంటే, థరూర్ ఎన్నిసార్లు కోరినా గత మూడేళ్లుగా తనను కలవని రాహుల్, ఈసారి మాత్రం అపాయింట్‌మెంట్ ఇచ్చారు.

# ఫైనల్ మ్యాచ్ కోసం ఎదురుచూపు

- దుబాయ్ వేదికగా మార్చి 09న టైటిల్? పోరు
- భారత్- న్యూజిలాండ్ మధ్య తుది సమరం
- అందరి దృష్టి విలియమ్సన్, విరాట్ పైనే..
- చరిత్ర సృష్టించనున్న విరాట్ కోహ్లీ
- ఫైనల్ పోరుకు వర్షం అడ్డంకి..



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 9న దుబాయ్‌లో జరుగుతుంది. ఇక్కడ టీం ఇండియా ఈ పోటీలో ఆడిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇది కాకుండా, భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించింది. మొత్తం మీద, అనుభవం, నైతికత రెండింటిలోనూ రోహిత్ శర్మ సేన కివీస్ కంటే ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఫైనల్ మ్యాచ్ పాకిస్తాన్ గడ్డపై ఆడి ఉంటే, అది న్యూజిలాండ్‌కు లాభదాయకంగా ఉండేదని కొంతమంది చెబుతున్నారు. ఎందుకంటే, ఇటీవల బ్లాక్ క్యాప్స్ టీం పాకిస్తాన్ గడ్డపై వరుసగా 7 మ్యాచ్‌లను గెలిచింది. ఇది రికార్డు సమం చేయడం లాంటిది. ఫిబ్రవరి 2006 నుంచి జూన్ 2008 వరకు పాకిస్తాన్‌లో టీం ఇండియా వరుసగా 7 మ్యాచ్‌లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక రెండవ సెమీఫైనల్లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, ఫైనల్ చేరుకుంది. ఐసీసీ నాకౌట్ పోటీల ఫైనల్లో ఒత్తిడిని మెరుగ్గా నిర్వహించే జట్టు విజేత అవుతుంది. టీం ఇండియా ఐదుసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించగా, న్యూజిలాండ్ మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. మార్చి 9న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తొలి సీజన్‌లో న్యూజిలాండ్‌పై ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి భారత జట్టుకు ఒక సువర్ణావకాశం ఉంది.న్యూజిలాండ్ సంచలనం రచిన్ రవీంద్ర ఇప్పటివరకు ఐదు వన్డే సెంచరీలు సాధించాడు. ఈ ఐదు సెంచరీలు ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రమే వచ్చాయి. రవీంద్ర విషయంలో భారత జట్టు జాగ్రత్తగా ఉండాలి. దీనితో పాటు, ఇప్పటివరకు ఐసీసీ పోటీలలో నాలుగు సెంచరీలు సాధించిన కేన్ విలియమ్సన్ కూడా సవాలును అందించడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ కూడా ఆడాడు. విలియమ్సన్, విరాట్ కోహ్లీ బ్యాట్స్ సరైన సమయంలో గర్జిస్తున్నాయి. ఫైనల్‌లో ఈ ఇద్దరు దిగ్గజాల మధ్య జరిగే ఘర్షణ కూడా రెండు జట్లకు చూడదగ్గదే అవుతుంది. ఐసీసీ ఈవెంట్లలో భారత్ %-% న్యూజిలాండ్ జట్ల హెడ్ టు హెడ్ రికార్డులను పరిశీలిస్తే, ఇరుజట్లు రెండుసార్లు తలపడ్డాయి. ఇందులో న్యూజిలాండ్ పైచేయి సాధించింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో, 2021 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రెండోసారి టైటిల్ కోసం రెండు జట్లు తలపడ్డాయి. కివీస్ జట్టు రెండు సార్లు గెలిచింది. ఇలాంటి పరిస్థితిలో, రాబోయే మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇదే ధోరణిని కొనసాగిస్తుందా లేదా భారత జట్టు ప్రతీకారం తీర్చుకుంటుందా అనేది చూడాలి. భారత స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ మార్చి 9ని తనకు చారిత్రాత్మక రోజుగా మార్చుకోగలడు. అతను ప్రపంచ రికార్డు సృష్టించడానికి కొన్ని పరుగుల దూరంలో ఉన్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచే అవకాశం ఉంది. ఇందుకుగాను కోహ్లీకి 46 పరుగులు మాత్రమే అవసరం. దీంతో ఈ టోర్నమెంట్ చరిత్రలో 791 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టనున్నాడు. విరాట్ ఇప్పటివరకు 17 మ్యాచ్‌ల్లో 746 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 6 అర్ధ సెంచరీలు ఉన్నాయి.విరాట్ క్రిస్ గేల్ రికార్డును బద్దలు కొట్టి ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా మారడమే కాకుండా, ఈ టోర్నమెంట్‌లో 800 పరుగులు పూర్తి చేసిన తొలి ఆటగాడిగా నిలిచే అవకాశం కూడా ఉంది. ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఈ మైలురాయిని చేరుకోలేకపోయాడు. విరాట్ కోహ్లీ పాకిస్తాన్ (100 నాటౌట్), ఆస్ట్రేలియా (84 పరుగులు) పై అద్భుత ఫామ్‌లో ఉన్నాడు.36 ఏళ్ల కోహ్లీ ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో ఒక భారీ ఘనతను సాధించాడు. వన్డేల్లో రన్-ఛేజ్‌లలో అతను 8000 పరుగుల మార్కును దాటాడు. ఈ ఘనతను సాధించడానికి అతను 159 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. 50 ఓవర్ల ఫార్మాట్‌లో లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇన్ని పరుగులు చేసిన రెండవ బ్యాట్స్‌మన్‌గా మారాడు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో అత్యధిక పరుగులు చేసిన వారిలో సచిన్ టెండూల్కర్ మొదటి స్థానంలో ఉన్నాడు. మాస్టర్ బ్లాస్టర్ 232 ఇన్నింగ్స్‌లలో 8720 పరుగులు చేశాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ 6115 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. పరుగుల వేటలో అత్యంత వేగంగా 8000 పరుగులు సాధించిన బ్యాట్స్‌మన్ కోహ్లీ. ఈ విషయంలో అతను టెండూల్కర్‌ను విడిచిపెట్టాడు. నిజానికి, భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్ దుబాయ్‌లో జరగాల్సి ఉంది. అక్కడ వర్షం పడే అవకాశం లేదు. అయితే, ఏదైనా సందర్భంలో వాతావరణం చెడుగా ఉంటే లేదా మ్యాచ్ రద్దు చేస్తే.. ఏ జట్టు ఛాంపియన్ అవుతుంది, భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ సమయంలో వర్షం పడితే, రిజర్వ్ డే ఏర్పాటు చేసుకునే నిబంధన ఉంది. దీనిలో ఆట మొదటి రోజు ఆగిపోయిన చోటు నుంచి ప్రారంభమవుతుంది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్‌లో ఫలితం రావాలంటే, కనీసం 25 ఓవర్లు ఆడటం అవసరం. ఆ తర్వాత %ఋూ% ఆధారంగా ఫలితాన్ని ప్రకటిస్తారు.భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్ టై అయితే, ఐసీసీ సూపర్ ఓవర్‌కు కూడా అవకాశం కల్పించింది. భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్‌లో రెండు రోజులూ వర్షం పడి, ఏదైనా కారణం చేత ఫలితం నిర్ణయించబడకపోతే, భారత్, న్యూజిలాండ్ రెండు జట్లను ఉమ్మడి విజేతలుగా ప్రకటిస్తారు.మరోవైపు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్ గురించి మాట్లాడితే, ఇప్పుడు అది దుబాయ్ మైదానంలో భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరుగుతుంది. 25 సంవత్సరాల క్రితం చివరిసారిగా టీం ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోయింది. ఇప్పుడు ఈ ఓటమికి టీం ఇండియా ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తోంది.



# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై డేవిడ్ మిల్లర్ అసంతృప్తి

- ఐసీసీ షెడ్యూలింగ్ ఓటమికి కారణమంటూ సంచలన వ్యాఖ్యలు

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై ఓటమి అనంతరం ప్రోటీస్ జట్టు విధ్వంసకర ఆటగాడు డేవిడ్ మిల్లర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఐసీసీ షెడ్యూలింగ్ సరిగ్గా లేదని విమర్శలు ఎక్కుపెట్టాడు. గందరగోళపు షెడ్యూలింగ్ వల్లనే తాము ఓడిపోవల్సి వచ్చిందని వివరించడం చర్చనీయాంశంగా మారింది. లాహోర్ వేదికగా మార్చ్ 5 బుధవారం జరిగిన రెండవ సెమీఫైనల్స్‌లో దక్షిణాఫ్రికా జట్టు న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. చోకర్స్ ముద్రను మరోసారి రుజువు చేసుకుంది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 362 పరుగుల భారీ లక్ష్యాన్ని ప్రోటీస్ జట్టు ముందు ఉంచింది. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు 9 వికెట్లు కోల్పోయి 312 పరుగులే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ ఆట విధ్వంసకరంగా మారింది. 67 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. టోర్నీలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ చేసినా లాభం లేకపోయింది. సెమీస్‌కు ముందు షెడ్యూలింగ్ స్పష్టత లేకపోవడంతో దక్షిణాఫ్రికా జట్టుకు తీవ్రమైన ప్రయాణ భారం ఎదురైంది. ఎందుకంటే రెండవ సెమీఫైనల్ లాహోర్‌లో మార్చ్ 5న జరిగింది. కానీ రెండవ సెమీఫైనల్ ఎవరెవరి మధ్య అనేది కాకపోయినా ఎక్కడ అనేది అంతకు ముందు ఆదివారం జరిగిన కివీస్ వర్సెస్ ఇండియా మ్యాచ్ తరువాతే స్పష్టత వచ్చింది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో కివీస్ గెలిచి ఉంటే దక్షిణాఫ్రికా సెమీఫైనల్స్ ఇండియాతో దుబాయ్‌లో ఆడాల్సి వచ్చేది. ఒకవేళ అదే జరిగితే ఆలస్యం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రోటీస్ జట్టు ఆదివారం ఉదయానికే దుబాయ్ చేరుకుంది. ఎందుకంటే తొలి సెమీఫైనల్ దుబాయ్‌లో మంగళవారం అంటే మార్చ్ 4న ఉంది. కానీ ఆదివారం మ్యాచ్‌లో ఇండియా గెలవడంతో దక్షిణాఫ్రికా జట్టు తిరిగి పాకిస్తాన్ లాహోర్‌కు చేరాల్సి వచ్చింది. ఇదంతా షెడ్యూలింగ్ గందరగోళం వల్ల జరిగిందని చెప్పుకొచ్చాడు. సెమీఫైనల్ చేరే జట్టుని బట్టి మ్యాచ్ ఎక్కడ జరుగుతుందో షెడ్యూల్ చేయడం సరైంది కాదనేది డేవిడ్ మిల్లర్ అభిప్రాయం. అందుకే ప్రయాణ బడలిక, అలసట కారణంగా మ్యాచ్‌పై ఏకాగ్రత లోపించిందన్నాడు. ఇక ఫైనల్‌లో తమ మద్దతు పూర్తిగా న్యూజిలాండ్ జట్టుకే ఉంటుందన్నాడు డేవిడ్ మిల్లర్. షెడ్యూలింగ్ లోపం కారణంగా ఈ టోర్నీలో ఇతర జట్లు కూడా ఇబ్బంది పడ్డాయి.

# రోహిత్ వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయాలి

- ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదు
- దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్



భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ కొంతకాలంగా డిఫరెంట్ అప్రోచ్ ఫాలో అవతున్న సంగతి తెలిసిందే. ప్రత్యర్థి ఎవరైనా, ఏ గేమ్ అయినా, ధాటిగా బ్యాటింగ్ చేసి జట్టుకు ఫ్లైయింగ్ స్టార్ట్ ఇస్తున్నాడు. అయితే దీని వల్ల చాలాకాలంగా తను 20- 40 పరుగుల మధ్యే ఔటవుతున్నాడు. తాజాగా హెడ్ కోచ్ గౌతం గంభీర్ కూడా దీన్ని సమర్థించాడు. రోహిత్ అందించే స్టార్ట్ తమకెంతో అవసరమని వ్యాఖ్యానించాడు. తన నుంచి ఇలాంటి ఇన్నింగ్సే కోరుకుంటున్నాట్లు పేర్కొన్నాడు. అయితే తాజాగా దీనిని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. రోహిత్ ఇలాంటి ఆటతీరు ప్రదర్శించడం సరికాదని, తను వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తే జట్టుకే మంచిదని వ్యాఖ్యానించాడు. ఏ బ్యాటర్ కైనా, 25- 30 పరుగులు చేస్తే ఆనందంగా ఉండదని, వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసి పరుగులు భారీగా సాధించాలని ఉంటుందని పేర్కొన్నాడు. రోహిత్ చాలా ప్రతిభావంతుడైన ప్లేయరని, అతడు ఎక్కువ సేపు క్రీజులో ఉంటే మ్యాచ్‌ను ప్రత్యర్థి నుంచి దూరం చేస్తాడని గావస్కర్ గుర్తు చేశాడు. 25 ఓవర్లపాటు బ్యాటింగ్ చేస్తే ఇండియా కచ్చితంగా 180-200 పరుగులు చేస్తుందని, అప్పటికి ఒకట్రెండు వికెట్లు కోల్పోయినా, తర్వాత బ్యాటర్ల సహకారంతో ఇండియా 350 పరుగుల మార్కును ఈజీగా చేరుకోగలదని పేర్కొన్నాడు. అలా చేస్తే టీమిండియాకి తిరుగుండదని వ్యాఖ్యానించాడు. రోహిత్ దగ్గర చాలా షాట్లు ఉన్నాయని, మిగతా బ్యాటర్ల కంటే బంతిని బాగా టైమ్ చేయగల సామర్థ్యం అతని సొంతమని ప్రశంసించాడు. అలాంటి బ్యాటర్ ఎక్కువ సేపు బ్యాటింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించాడు. చాలా తక్కువ పరుగులకే ఎక్కువ సార్లు ఔటవడం రోహిత్ కు కూడా నచ్చబోదని గావస్కర్ పేర్కొన్నాడు. ఏ బ్యాటర్ అయినా సుదీర్ఘంగా బ్యాటింగ్ చేయడానికి మొగ్గు చూపుతాడని, అనవసర దూకుడు కన్నా వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేస్తేనే వన్డేల్లో భారీ స్కోర్లు సాధించవచ్చని పేర్కొన్నాడు. మరోవైప వన్డేల్లో సుదీర్ఘమైన బ్యాటింగ్ చేయగల సత్తా రోహిత్ కు ఉంది. వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు 264 పరుగుల రికార్డు రోహిత్ పేరిటే ఉంది. అలాగే మూడు డబుల్ సెంచరీలు చేసిన ఏకైక ప్లేయర్ గా రోహిత్ రికార్డులకెక్కాడు. దీంతో రోహిత్ సుదీర్ఘంగా బ్యాటింగ్ చేసి, సెంచరీలు సాధించాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న భారత్.. లీగ్ దశతోపాటు సెమీస్ లోనూ అజేయంగా నిలిచి, ఫైనల్ కు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో మాజీ చాంపియన్ న్యూజిలాండ్ ను తలపడనుంది. ఇక ఇప్పటివరకు జరిగిన రెండు ఐసీసీ ఫైనల్స్ లోనూ కివీస్ చేతిలో భారత్ ఓడిపోయింది. 2000 ఛాంపియన్స్ ట్రోఫీ, 2023 ఐసీసీ వరల్డ్ టెస్టు చాంపియన్షిప్ ఫైనల్స్ లోనూ ఇండియా ఓడిపోయింది. ఆదివారం జరిగే మ్యాచ్ లో గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది.

# సునీల్ ఛెత్రి మళ్లీ వచ్చేస్తున్నాడు

## - రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న ఫుల్‌బాల్ ఆటగాడు



భారత ఫుట్?బాల్ లెజెండరీ ప్లేయర్ సునీల్ ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయంపై యూ టర్న్ తీసుకున్నాడు. మళ్లీ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రకటించాడు. ఫిఫా ఆధ్వర్యంలో ఈ నెలలో జరగనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఛెత్రి మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫుట్‌బాట్ ఫెడరేషన్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఫిఫా ఆధ్వర్యంలో ఈనెలలో 'ఇంటర్నేషనల్ విండో' జరగనుంది. పలు టోర్నీల్లో క్వాలిఫై అవ్వడం కోసం దీన్ని నిర్వహిస్తారు. ఈ నెల 19న మాల్దీవులతో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టు ఆడనుంది. ఇక 2027లో జరగనున్న %ూఖీజ% ఆసియా కప్‌లో అర్హత సాధించేందుకు భారత జట్టు ఈనెల 25న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. కాగా, ఈ స్టార్ ఆటగాడు గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. చివరిసారిగా 2024 ఫిఫా వరల్డ్?కప్? క్వాలిఫైయర్స్?లో జూన్ 6న కువైట్?తో జరిగిన మ్యాచ్?లో భారత్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఆ తర్వాత ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ తరఫున ఆడుతున్నాడు. 19 ఏళ్ల పాటు జాతీయ జట్టుకు సుదీర్ఘంగా ఆడిన సునీల్ ఛెత్రి తన కెరీర్‌లో ఎన్ని అత్యుత్తమ రికార్డులు నమోదు చేశాడు. భారత్ తరఫున అత్యధిక గోల్స్ (95) చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్?గా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక గోల్స్ చేసిన లిస్ట్?లో ఛెత్రి నాలుగో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు ఈ జాబితాలో పోర్చుగల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో (128 గోల్స్, 205 మ్యాచ్?ల్లో) టాప్?లో ఉండగా, ఇరాన్ ప్లేయర్ అలీ డే (108 గోల్స్, 148 మ్యాచ్?ల్లో) రెండు, అర్జెంటినా స్టార్? లియోనల్ మెస్సీ (106, 180 మ్యాచ్?ల్లో) మూడో స్థానంలో ఉన్నారు.



## పర్సనల్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నాగచైతన్య దంపతులు

**• హనిమూన్‌కు వెళ్లిన చైతన్య,శోభిత..ఫొటోలు వైరల్**

'తండేల్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాగ చైతన్య ప్రస్తుతం తన పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేస్తున్నాడు. పెళ్లి అయిన అనంతరం తొలిసారి తన భార్య శోభితా ధూళిపాళ్లతో కలిసి ఇంటర్‌నేషనల్ ట్రిప్ యూరప్ వెకేషన్‌కు వెళ్లగా.. ఇందుకు సంబంధించిన ఫొటోలను శోభితా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. ఇద్దరి కలిసి ఫుడ్ తింటున్న ఒక ఫొటోను పోస్ట్ చేయడంతో పాటు దీనికి 'వైబ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం వైరలవుతున్న ఈ ఫొటోను మీరు చూసేయండి. సమంతతో విడాకుల అనంతరం చైతూ శోభితాతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్న ఈ జంట డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహం చేసుకున్నారు. అయితే పెళ్లి అయిన అనంతరం నాగ చైతన్య తండేల్ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో ట్రిప్ వెళ్లకుండా సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేసింది ఈ జంట. ఇప్పుడు సినిమాల నుంచి విరామం తీసుకున్న చైతూ తాజాగా హనీమూన్ ట్రిప్ వెళ్లినట్లు తెలుస్తుంది. సినిమాల విషయానికి వస్తే.. ఇటీవల తండేల్‌తో రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ప్రస్తుతం విరుపాక్ష దర్శకుడు కార్తీక్ వర్మ దండుతో ఒక సినిమా చేయబోతున్నాడు. మైథాలాజికల్ సైన్స్ ఫిక్షన్‌గా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే పట్టాలెక్కనుంది.

## నా భర్తతో ఎలాంటి విభేదాలు లేవు : కల్పన



సింగర్ కల్పన కోలుకోగా ఆమె తాజాగా వీడియో విడుదల చేసింది. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతుందని, దానిని ఆపేయాలని వీడియోలో చెప్పింది. నేను నా భర్త నా కూతురు సంతోషంగా ఉన్నాం. నాకు ఇప్పుడు 45 సంవత్సరాలు. ఈ వయస్సులో పీహెచ్ డీ, ఎల్ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లనే ఇవన్నీ చేస్తున్నాను. మా కుటుంబం చాలా అన్యోన్యంగా ఉంది. వృతిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. అందుకే చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన టాబ్లెట్స్ కాస్త ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువలన స్పృహ తప్పి పడిపోయాను నా భర్త సకాలంలో స్పందించడం, కాలనీ వాసులు, పోలీసులు సకాలంలో స్పందించడం వలన ఈ రోజు నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మీ ముందుకు వస్తాను. ఆయన సహకారం వలన అన్ని రంగాలలో రాణిస్తున్నాను. నా జీవితంలో బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి ఎంక్వైరీ చేసిన అందరికి నా కృతజ్ఞతలు అని కల్పన వీడియోలో తెలిపింది.



## నా స్నేహితుడి వల్ల గర్భవతిని అయ్యాను : కుబ్రా

2013లో ఒక రాత్రి తన స్నేహితుడితో.. గడిపిన కారణంగా తాను గర్భవతినయ్యానని కుబ్రా ఆ పుస్తకంలో వెల్లడించింది. ఎవరికీ తెలియకూడదని ఆమె రహస్యంగా గర్భస్రావం కూడా చేయించుకుంది. ఇప్పుడు, దాదాపు 12 సంవత్సరాల తరువాత, కుబ్రా ఆ సంఘటన గురించి బహిరంగంగా మాట్లాడింది. అబార్షన్ చేయాలని ఎందుకు నిర్ణయించుకున్నారో, ఆ సమయంలో ఆమె మానసిక స్థితి ఎలా ఉందనేది వివరించింది. అంతేకాదు రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూకు వెళ్లిన కుబ్రా ఈ విషయం గురించే మాట్లాడింది. తాను గర్భస్రావం చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆ కష్ట సమయాన్ని దాటుతున్నప్పుడు తాను మానసికంగా అస్థిరతకు లోనయ్యా అంటూ చెప్పింది. ఆ సమయంలో తాను చాలా సున్నితంగా బలహీనంగా ఉన్నానంటూ ఎమోషనల్ అ యింది. తాను ఆ నిర్ణయం తీసుకోకపోతే.. పుట్టబోయే బిడ్డతో జీవించే ధైర్యం తనకు లేదని.. అది తన మనసుపై గొప్ప ప్రభా వాన్ని చూపిందంటూ వివరించింది. ముందు బాధేసినప్పటికీ.. ఆ తర్వాత తను తీసుకున్న నిర్ణయం సరైదేనని చెప్పింది.

## రెడ్ డ్రెస్‌లో ఫోజులిచ్చిన అందాల భామ శృతిహాసన్



అందాల ముద్దుగుమ్మ స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ.తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.

## నా ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయింది : సంగీత దర్శకుడు ఇమ్మాన్

నేషనల్ అవార్డు విన్నర్, ప్రముఖ తమిళ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ ఎక్స్ అకౌంట్ హ్యాక్ అయ్యింది. ఈ విషయాన్ని ఇమ్మాన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తన అభిమానులకు తెలియజేశాడు. నా అధికారిక ఎక్స్ ఖాత హ్యాక్‌కి గురైంది. హ్యాకర్ నా ఖాతాకు సంబంధించిన ఈమెయిల్, పాస్‌వర్డ్‌ను మార్చాడు అలాగే గత 24 గంటల్లో నా ఖాతా నుంచి పోస్ట్‌లు పెట్టాడు. నేను ప్రస్తుతం 'ఎక్స్' సపోర్ట్ కోసం సంప్రదించాను. నా ఖాతాను వీలైనంత త్వరగా తిరిగి పొందేందుకు వేగంగా పని చేస్తున్నాను. నేను గత 20 సంవత్సరాలుగా సంగీత రంగంలో ఉన్నాను. అందువలన నా విశ్వసనీయత అలాగే నా అనుచరులతో ఉన్న రిలేషన్ నాకు చాలా ముఖ్యం. నేను ఎక్స్ (ట్విట్టర్) ను తక్షణ చర్య తీసుకోవాలని, నాకు ఖాతా యాక్సెస్ తిరిగి పొందడంలో సహాయం చేయాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను. నా ఖాతా మళ్లీ తిరిగి వస్తే మీకు అప్‌డేట్ చేస్తానని ఇమ్మాన్ వెల్లడించాడు.

## దిల్‌రుబాకు మీ మాజీ ప్రేయసితో వెళ్లకండి : కిరణ్ అబ్బవరం

'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న నటుడు కిరణ్ అబ్బవరం మరో క్రేజీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా'. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మార్చి 14, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు వారం కూడా లేకపోవడంతో తాజాగా చిత్రబృందం ట్రైలర్ వేడుకను నిర్వహించింది. ఈ వేడుకలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "దిల్ రూబా సినిమాకి వీలైతే మీ లవర్‌తో, కొద్దిగా కష్టంగా ఉంటుంది కానీ మీ ఎక్స్‌తో సినిమాకి వెళ్ళండి. బయటికి వచ్చేటప్పుడు మీరు మీ లవర్, మీ ఎక్స్ ముగ్గురూ చాలా హ్యాపీగా ఫ్రెండ్‌షిప్‌తో బయటికి వస్తారు అంటూ చెప్పుకోచ్చాడు. ఎక్స్ మీద మనకు ప్రేమ పోవచ్చు కానీ ఫ్రెండ్‌షిప్ అలానే ఉంటుంది. అందుకే ఈ సినిమాను వారితో కలిసి చూడండి అంటూ" చెప్పుకోచ్చాడు. అయితే కిరణ్ కామెంట్లపై నెటిజన్లు వింతంగా స్పందిస్తున్నారు. మా ఎక్స్ భర్తను కిరణ్ ఒప్పిస్తాడా అంటూ కామెంట్లు పెడుతున్నారు.



## కంఫర్ట్ లేదన్న ఫొటోలు తీస్తారా..?

**- జర్నలిస్టులపై రుక్సార్ ధిల్లాన్ ఆగ్రహం**

టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫొటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకోచ్చింది.



Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656